# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - ఆదివారం 15 జూన్ 2025 | సంపుటి:9 | సంచిక:169 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM




పదేండ్ల తరువాత పురస్కరిస్తున్న సినిమా అవార్డుల లోగో టీజీఎఫ్ఏ మెమెంటో అద్భుత కళారూపమన్న ప్రశంసలు పొందుతున్న దీన్ని మన గిరిజన బిడ్డ, అంతర్జాతీయ ఆర్టిస్ట్ రామ్‌నాయక్ డిజైన్ చేశారు.




## సంబురంగా గద్దర్ ఫిల్మ్ అవార్డుల వేడుక

తెలుగు సినిమా రంగంలో దశాబ్ద కాలం తరువాత కొత్త పొద్దు పొడుపునకు శ్రీకారం చుట్టింది రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం. అందంగా ముస్తాబైన హైటెక్స్ వేదికపై ఎఫ్‌డీసీ ఆధర్యంలో తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని పండుగగా జరుపుకుంది. శనివారం జరిగిన ఈ ప్రదానోత్సవానికి సీఎం, డిప్యూటీ సీఎం భట్టి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. తెలుగు సినీరంగం తరలి వచ్చింది. వీరితో పాటు పలు సెలబ్రిటీలు కూడా హాజరై వేలాదిగా విచ్చేసిన అభిమానులను అలరించారు. ఈ అవార్డుల పురస్కారోత్సవంలో పలు ఆసక్తికర దృశ్యాలు ఆవిష్కృతమైనాయి.. పరిణామాలు చోటు చేసుకున్నాయి. పాఠకులకు వినోదంతో పాటు, విజ్ఞానం అందించే ఈ సినిమా సంబురాల చిత్రాలు, వివరాలు..

వివరాలు 8లో



మా నాన్న కూడా ప్రమాదంలోనే మరణించారు..

## విమాన ప్రమాద మృతుల కుటుంబాల బాధ అర్థం చేసుకోగలను

- కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు
- ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
- ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిపుణుల కమిటీ.. హోం శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు



ఢిల్లీ, జూన్ 14ః అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఢిల్లీలో

...మిగతా 2లో

### బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు

మొదలుపెట్టినమన్న ఎయిరిండియా

ఢిల్లీ, జూన్ 14ః ఎయిరిండియా వద్దనున్న బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమానాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాలన్న పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్ ఆదేశాలకు అనుగుణంగా సంస్థకు చెందిన 'బోయింగ్ 787 డ్రీమ్లైనర్' విమానాల్లో తొమ్మిదింటిలో భద్రతా తనిఖీలు పూర్తి చేసినట్లు ఎయిరిండియా వెల్లడించింది. మిగిలిన 24 డ్రీమ్లైనర్ల తనిఖీలు త్వరలోనే పూర్తిచేయనున్నట్లు తెలిపింది. 'డీజీసీఏ ఆదేశాల ప్రకారం వన్-టైమ్ భద్రతా తనిఖీలు పూర్తి చేసే ప్రక్రియను ఎయిరిండియా

...మిగతా 2లో

### విమానం తోక భాగంలో మృతదేహం



ఢిల్లీ, జూన్ 14ఃగుజరాత్లోని అహ్మదాబాద్లోని ఎయిరిండియా విమానం కుప్పకూలిన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అటు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు అధికారులు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. ఈక్రమంలోనే శనివారం ఉదయం శిథిలాలను తొలగిస్తుండగా

...మిగతా 2లో

## ఏపీ సీఎం చంద్రబాబుతో సినీ ప్రముఖుల సమావేశం వాయిదా



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన సినీ ప్రముఖులు సమావేశం వాయిదా పడింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 15న సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరగాల్సి ఉంది. అయితే.. షూటింగ్‌ల కారణంగా పలువురు ఇతర ప్రాంతాల్లో ఉండటం, ముఖ్యమైన పెద్దలు అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదా పడినట్టు సమాచారం.



## సమయం లేదు మిత్రమా! శరణమా..న్యాయ సమరమా?


అమరావతి: తల్లికి వందనంపై వైసీపీ నేతలు చేసిన ఆరోపణలకు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించి.. సవాల్ విసిరారు. అయితే సవాల్ గడువు ముగియడంతో మంత్రి నారా లోకేశ్ శనివారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందిస్తూ.. కాస్త ఘాటుగా వైసీపీ నేతలకు కౌంటర్ ఇచ్చారు. సవాల్ చేస్తే సౌండ్ ఆఫ్! అంటూ మంత్రి లోకేష్ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్ రెడ్డి గారికి అలవాటన్నారు.తల్లికి వందనం డబ్బులు నా

...మిగతా 2లో

## 19న శుభాంశు యాత్ర

21న ఐఎస్ఎస్‌తో అనుసంధానం

అందులోని భార రహిత స్థితిలో 14 రోజుల పాటు కొనసానున్న ప్రయోగాలు



ఢిల్లీ, జూన్ 14ః భారత వ్యోమగామి శుభాంశు శుక్లా జూన్ 19వ తేదీన అంతరిక్ష యాత్ర ప్రారంభం కానున్నది. ఇస్రో ఈ కొత్త తేదీని ప్రకటించింది. సాంకేతిక సమస్యలతో ఈ రోదసియాత్ర పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన సంగతి పాఠకులకు విదితమే. యాక్సియం-4లో మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు యాత్రకు బయలుదేరనున్నట్లు ఇస్రో తెలిపింది. ఈనెల 11న ప్రయోగానికి

...మిగతా 2లో

ప్రైమ్ మినిస్టర్ ఫారిన్ టూర్..

## 16న జీ-7 సదస్సులో పాల్గొననున్న మోడీ

సైప్రస్, కెనడా, క్రోయేషియా పర్యటన



ఢిల్లీ, జూన్ 14ః ప్రధాని మోడీ 16, 17 తేదీల్లో కెనడాలో జరిగే జీ7 సదస్సులో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సైప్రస్, క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలైడ్స్ ఆహ్వానం మేరకు మోడీ ఆ దేశంలో జూన్ 15-16 తేదీల్లో పర్యటిస్తారు. ఆ దేశాధ్యక్షుడితో ఆయన చర్చలు జరపనున్నారు. అక్కడి వ్యాపారవేత్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16-17న కననాస్కిస్లో జరగనున్న జీ-7 సదస్సుకు హాజరుకానున్నారు. ఇందులో భాగంగా జీ-7 దేశాధినేతలతో భేటీ అవుతారు. అదే విధంగా జీ-7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు.

కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదం

## దురదష్టకరం: పవన్



అమరావతి: శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదష్టకరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఇటీవల కూర్మ గ్రామంలోని

...మిగతా 2లో

## పహల్గాం 'హీరో' భార్యకు ఉద్యోగం

పర్యాటకులను రక్షించే క్రమంలో ప్రాణ త్యాగం చేసిన అదిల్ హుస్సేన్ షా ఇంటికి వెళ్లిన ఆ రాష్ట్ర గవర్నర్

2

## కట్టి పడేసిన విమానాల విన్యాసాలు

ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ల పాసింగ్ ఔట్ పరేడ్



2

నేటితో ముగియనున్న వేట నిషేధ కాలం..

## మత్స్యకారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు



అమరావతి: సముద్రంలో ఇవాళ అర్ధరాత్రి నుంచి తిరిగి చేపలవేట మొదలు కానుంది. ఈ ఏడాది ఏప్రిల్ 14 అర్ధరాత్రి నుంచి జూన్ 14 వరకు సముద్రంలో చేపలు, రొయ్యలు, ఇతర మత్స్య సంపద వేటపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే. రెండు నెలల వేట నిషేధ సమయం ఇవాల్టితో ముగియనున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో చేపల వేట సాగించేందుకు మత్స్యకారులు సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

...మిగతా 2లో

టెహ్రాన్‌పై మళ్లీ దాడులు..

## ఇది ఆరంభమేనన్న నెతన్యాహు



టెల్ అవీవ్, జూన్ 14: ఇజ్రాయెల్- ఇరాన్‌ల మధ్య దాడులు తీవ్రతరమయ్యాయి. శనివారం కూడా పరస్పర దాడులతో ఇరుదేశాలు విరుచుకుపడు తున్నాయి. టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేయగా.. టెల్‌అవీవ్‌పై ఇరాన్ మిస్సైళ్లను ప్రయోగించింది. టెహ్రాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీగా పేలుడు శబ్దాలు వినిపించాయని స్థానిక మీడియా పేర్కొంది. మెహ్రాబాద్ విమానాశ్రయంపై కూడా దాడులు జరిగినట్లు వెల్లడించింది. దాడి నేపథ్యంలో ఆ ప్రదేశంలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఇక, ఈ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. 'ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూల్చివేయడానికి చేస్తున్న మా ప్రయత్నాల్లో ఇది ఆరంభం మాత్రమే. మరిన్ని జరగబోతున్నాయి' అని ఆయన ఓ వీడియోలో పేర్కొన్నారు. ఇక, ఇరాన్ కూడా ఇజ్రాయెల్ మిస్సైళ్లతో విరుచుకుపడింది. టెల్‌అవీవ్ పౌరుల నివాసాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఇందులో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా.. 10 మంది గాయపడ్డారు. ఐడీఎఫ్ కూడా ఈ

...మిగతా 2లో

దాడులు కొనసాగితే ఇరాన్

## నాశనమైపోతుంది

ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి హెచ్చరిక

జరూసలెం, జూన్ 14: తమ దేశంపై ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం కొనసాగిస్తే.. టెహ్రాన్ తగలబడిపోతుందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరించారు. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌లోని అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. తొలుత భారీ సంఖ్యలో డ్రోన్లను టెల్‌అవీవ్‌పైకి పంపిన టెహ్రాన్..ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఆగ్రహానికి గురైన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ఇరాన్‌పై

...మిగతా 2లో

# సమయం లేదు మిత్రమా! శరణమా.. న్యాయ సమరమా?

(మొదటి పేజీ తరువాయి)

జేబులోకి వెళ్ళాయి అంటూ చేసిన ఆరోపణలు నిరూపించాలని 24 గంటల ఛాలెంజ్ చేశానని పేర్కొన్నారు. సమయం ముగిసింది, రుజువు చెయ్యలేదు, క్షమాపణ కోరలేదని తెలిపారు. అందుకే మిమ్మల్ని ఫేక్ జగన్ అనేదంటూ వ్యంగ్యంగా అన్నారు. లీగల్ యాక్షన్ చర్యలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండంటూ సవాల్ విసిరారు. సమయం లేదు మిత్రమా! శరణమా..న్యాయ సమరమా? తేల్చుకోండంటూ ముగించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుంది. అందులోభాగంగా తాజాగా తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు స్పందిస్తూ..

ఈ పథకంలో కొంత నగదు మంత్రి నారా లోకేశ్ ఖాతాలోకి వెళ్లాయంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ పైవిధంగా స్పందించారు.

ఇంతకీ వైసీపీ నేతలు ఏమన్నారంటే.. తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి అందులో రూ. 2 వేలు నారా లోకేశ్ ఖాతాలో పడ్డాయంటూ వైసీపీ నేతలు ఆరోపించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. దీనిని రుజువు చేయాలి.. లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలన్నారు. అలా చేయకుంటే.. వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తానని స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదని పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదంటూ వైసీపీ దుష్ప్రచార మూకల్ని మంత్రి లోకేశ్ హెచ్చరించారు.

# 19న శుభాంశు యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ముందు రాకెట్లో లిక్విడ్ ఆక్సిజన్ లీక్ సమస్యను ఎరిష్కరించామని ఇస్రో వెల్లడించింది. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్ ను నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ క్యాప్సూల్ ను ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సి ఉంది. అయితే, వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇక, భూమి నుంచి బయలుదేరి 28 గంటల రోదసీయానం తర్వాత ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానమవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14 రోజుల పాటు భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోడీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో సంభాషిస్తుంది.



## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదం
# దురదృష్టకరం: పవన్

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే రాధాకష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

# వడ్డీ రేట్లు తగ్గింపు
## గృహ రుణగ్రహీతలకు ఎస్‌బీఐ శుభవార్త
### అమృత్ వృష్టి వడ్డీ రేట్ల కోత

ఢిల్లీ, జూన్ 14ః ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ గ్రహీతలకు శుభవార్త చెప్పింది. ఆర్బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో హోమ్ లోన్లపై వడ్డీని తగ్గించింది. ఈ కొత్త వడ్డీ రేట్లు నేటి (జూన్ 15)నుంచి అమల్లోకి రానునున్నాయి. ఆర్బీఐ ప్రకటన నేపథ్యంలో ఇప్పటికే పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు ప్రకటించాయి.

**అమృత్ వృష్టి వడ్డీ రేట్ల కోత**

హోమ్లోన్ వడ్డీ రేట్లతో పాటు స్పెషల్ ఎఫ్డీ స్కీమ్ 'అమృత్ వృష్టి' వడ్డీ రేట్లనూ ఎస్బీఐ సవరించింది. ఈ పథకంలో ఇది వరకు ఇస్తున్న వడ్డీపై 25 బేసిస్ పాయింట్లను కోత పెట్టింది. ఇకపై 444 రోజుల కాలవ్యవధి కలిగిన ఈ పథకంలో సాధారణ పౌరులకు 6.60 శాతం వడ్డీ లభిస్తుంది. జూన్ 15 నుంచి ఈ రేట్లు అమల్లోకి రానున్నాయి. సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం వడ్డీ లభిస్తుంది.



# కట్టి పడేసిన విమానాల విన్యాసాలు

దుండిగల్, మనం న్యూస్: ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఎయిర్ షో ఆకట్టుకుంది. అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ హాజరయ్యారు. వైమానిక దళంలోని వివిధ విభాగాల్లో ప్రీ-కమిషనింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న ఫ్లైట్ క్యాడెట్లు పాల్గొన్నారు. పరేడ్ సందర్భంగా విమానాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



## మత్స్యకారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు

(మొదటి పేజీ తరువాయి)

వారికి శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చేపల వేట సాగించాలని మంత్రి సూచించారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారుల సేవలో భాగంగా రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకారులకు రూ.258.356 కోట్లను వేట నిషేధిత కాలం భతి క్రింద అందజేశారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.20 వేలు చొప్పున బ్యాంక్ ఖాతాలకు జమచేసి, మాట నిలబెట్టుకున్నందుకు గర్వంగా ఉందని అచ్చెన్నాయుడు అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం రెట్టింపు భతి ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## పహల్గాం 'హీరో' భార్యకు ఉద్యోగం
### పర్యాటకులను రక్షించే క్రమంలో ప్రాణ త్యాగం చేసిన అదిల్ హుస్సేన్ షా ఇంటికి వెళ్లిన ఆ రాష్ట్ర గవర్నర్

కశ్మీర్, జూన్ 14ః పహల్గాం ఉగ్రదాడి సందర్భంగా ప్రయాణికులను కాపాడటానికి టెర్రరిస్టులకు ఎదురొడ్డి నిలిచిన ధీరుడిని ఎంతోకొంత గౌరవించుకున్న సుదినం శనివారం. ఉగ్రవాదుల చేతిలో చిక్కుకున్న పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో స్థానిక పోనీ గైడ్ సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా మరణించిన సంగతి విదితమే. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా శనివారం అదిల్ ఇంటికి వెళ్లి ఆయన భార్య గుల్నాజ్ అఖ్తర్ కు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. ఒక పేద కుటుంబంలో జన్మించి, ఇంటర్ చదివిన ఆదిల్ అమర్నాథ్ యాత్ర సమయంలో పహల్గాంకు వచ్చే పర్యాటకుల కోసం పోనీ గైడ్ గా పనిచేసేవాడు. యాత్రికుల్ని గుర్రంపై తీసుకెళ్లి వాళ్లకి అక్కడి ప్రదేశాలు చూపిస్తూ, వాటి గురించి వివరించేవాడు. ఉగ్రమూక పర్యాటకులపై కాల్పులు జరిపిన సందర్భంలో ఆదిల్ ఎంతో ధైర్య సాహసాలతో ఉగ్రవాదుల నుండి తుపాకీని లాక్కొని పర్యాటకుల్ని రక్షించడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. దీంతో ఉగ్రమూక అదిల్ ను తుపాకీతో కాల్చి చంపారు.

## విమాన ప్రమాద మృతుల కుటుంబాల
# బాధ అర్థం చేసుకోగలను

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. 'ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నామని రామ్మోహన్ మీడియాతో చెప్పారు.

**నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు..**



దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్ ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం' అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు.

**650 అడుగుల ఎత్తుకు వెళ్లగానే కూలిపోయింది..**

విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. " అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం" అని ఆయన వివరించారు.

## లోకేశ్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైకాపాలో ఒక్కరికైనా ఉందా..?: మంత్రి గొట్టిపాటి


అమరావతి: తల్లికి వందనం పథకం కింద ఒక్క రోజులో విద్యార్థులకు రూ.10 వేల కోట్ల లబ్ధి ఓ రికార్డు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. తల్లులకు చేకూర్చే లబ్ధి చూసి ఓర్వలేకే ఈ పథకంపై వైకాపా విష ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. లోకేశ్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైకాపాలో ఒక్కరికైనా ఉందా?అని ప్రశ్నించారు. నిన్నటిదాకా మహిళలను వైకాపా సైకోలు కించపరిచారని.. ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండటం చూసి తట్టుకోలేక పోతున్నారని గొట్టిపాటి విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి దష్టి సారించిందని అన్నారు.

తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించిన విషయం తెలిసిందే. రూ.2వేలు తన ఖాతాలో పడినట్టు రుజువు చేయాలని.. లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## చట్టపరమైన చర్యలు ఎదుర్కొనేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి: మంత్రి లోకేశ్

అమరావతి: చట్టపరమైన చర్యలు ఎదుర్కొనేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. శరణమో.. న్యాయ సమరమో తేల్చుకోవాలని స్పష్టం చేశారు. ఇక సమయం లేదని వ్యాఖ్యానించారు. సవాల్ చేస్తే జగన్‌కు సౌండ్ ఆఫ్ అయిందని ఆక్షేపించారు. బురద చల్లడం.. పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్‌కు అలవాటేనని దుయ్యబట్టారు. తల్లికి వందనం డబ్బులు తన జేబులోకి వచ్చాయంటూ చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని సవాల్ చేసిన సమయం ముగిసిందని పేర్కొన్నారు. రుజువు చేయలేదు.. క్షమాపణ కోరలేదని, అందుకే ఫేక్ జగన్ అనేది అని విమర్శించారు.

## బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానాల్లో తనిఖీలు



(మొదటి పేజీ తరువాయి)

కొనసాగిస్తోంది. బోయింగ్ 787 విమానాలు భారత్కు తిరిగి రాగానే తనిఖీలు చేస్తున్నాం. ఇప్పటికే తొమ్మిది విమానాలకు పూర్తిచేయగా.. మరో 24 విమానాలకు గడువులోగా పూర్తిచేస్తాం. ఈ తనిఖీల్లో కొన్నింటికి అధిక సమయం పట్టే అవకాశం ఉంది. దాంతో సుదీర్ఘ ప్రయాణ మార్గాల్లో నడిచే విమానాలకు ఆలస్యం కావచ్చు. వీటికి సంబంధించిన సమాచారాన్ని ప్రయాణికులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తాం. ఎయిర్పోర్టుకు వెళ్లేముందు విమానాల స్టేటస్ను ముందుగానే చెక్ చేసుకోవాలని ప్రయాణికులకు సూచిస్తున్నాం'' అని తాజా ప్రకటనలో ఎయిరిండియా పేర్కొంది. టాటా సంస్థలకు చెందిన ఎయిరిండియా దగ్గరున్న బోయింగ్ 787 డ్రీమ్లైనర్ విమానాలకు సంబంధించి వివిధ వ్యవస్థల పనితీరును తనిఖీ చేయడంతోపాటు, టేకాఫ్‌కు సంబంధించిన పరిమితులను పరిశీలించాలని డీజీసీఏ సూచించింది. ప్రస్తుతం ఎయిరిండియా దగ్గర బోయింగ్ 787-8 విమానాలు 26, బోయింగ్ 787-9 విమానాలున్నట్టు సమాచారం.

## విమానంతోక భాగంలో మృతదేహం

(మొదటి పేజీ తరువాయి)

విమానం తోక భాగంలో మృతదేహాన్ని గుర్తించారు.గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఈ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే విమానాశ్రయం సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కుప్పకూలిన సంగతి తెలిసిందే. దీంతో దాదాపుగా విమానం మంటల్లో కాలిపోగా.. తోకభాగం మాత్రం భవనంపై చిక్కుకుపోయింది. శనివారం ఉదయం వాటిని తొలగిస్తుండగా.. ఓ మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది గుర్తించారు. అది విమానంలో విధులు నిర్వర్తించిన ఎయిర్హోస్టెస్లో ఒకరి మృతదేహం అని అధికారులు వెల్లడించారు.

**విమానంలో '11 ఎ' సీటు మిస్టరీ**

**ఇప్పటిది కాదు.. 27 ఏళ్ల కిందటే..**

మే డే.. నో పవర్: పైలట్ చివరి మాటలు

మరోవైపు ప్రమాదానికి ముందు పైలట్ చివరి మాటలకు సంబంధించిన ఓ ఆడియో సందేశం బయటికొచ్చింది. కేవలం ఐదు సెకన్ల మెసేజ్ అది. అందులో ఎయిరిండియా సీనియర్ పైలట్ కెప్టెన్ సుమిత్ సభ్రావల్.. 'మేడే.. మేడే.. మేడే.. నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్' అని మెసేజ్ ఇచ్చారు. ఆ వెంటనే విమానం కూలిన సంగతి తెలిసిందే.

ఈ ప్రమాదంపై కేంద్ర పౌరవిమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం దిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ఘటనపై దర్యాప్తునకు అత్యున్నత కమిటీని ఏర్పాటుచేసేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 274కు చేరిన.

# ఇది ఆరంభం మాత్రమేనన్న నెతన్యాహు

(మొదటి పేజీ తరువాయి)

దాడులను ధ్రువీకరించింది. ఈ సందర్భంగా ఇరాన్ తమ పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించింది. ఇజ్రాయెల్ ఆయుధ వ్యవస్థల్లోని ఐరన్ డోమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ నుంచి దూసుకొస్తున్న మిస్సైళ్లను అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ దీన్ని ఉపయోగిస్తోంది. ఈనేపథ్యంలో శనివారం టెహ్రాన్ చేసిన మిస్సైల్ దాడులను ఈ ఐరన్ డోమ్ అడ్డుకోలేకపోయిందని తెలుస్తోంది. దీంతో ఆ మిస్సైల్స్ టెల్అవీవ్ లోపలికి దూసుకు రాగా.. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పేలుళ్లు సంభవించాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# 'దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలమవుతుంది

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ తమ దేశంపై క్షిపణులను ప్రయోగించడం కొనసాగిస్తే.. టెహ్రాన్ తగలబడిపోతుందని హెచ్చరించారు. పౌర నివాసాలపై దాడులు చేసి..వారికి హాని తలపెట్టాలని చూస్తే..ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఖమేనీ తన చర్యలతో తన దేశంలోని ప్రజలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని అన్నారు.

**టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం: ఐడీఎఫ్**

ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై తిరిగి దాడులు చేయడానికి తమదేశ వైమానిక దళం సిద్ధంగా ఉందని ఐడీఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ వైమానిక దళ చీఫ్ మేజర్ జనరల్ టోమర్ బార్ పరిస్థితులను అంచనా వేస్తున్నట్లు సమాచారం. కాగా టెల్అవీవ్‌పై టెహ్రాన్ చేస్తున్న దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

**అమెరికా, ఫ్రాన్స్, యూకే స్థావరాలపై దాడులు చేస్తాం: ఇరాన్**

తాము ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే పశ్చిమాసియాలోని ఆయా దేశాల స్థావరాలను, నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. తమపై దాడులకు పాల్పడుతున్న టెల్అవీవ్‌కు వాషింగ్టన్ మద్దతునిస్తుందని ఇప్పటికే ఇరాన్ అధికారులు ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా అవన్నీ తప్పుడు ప్రచారాలని అగ్రరాజ్యం కొట్టిపడేసింది.

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ గురువారం అర్ధరాత్రి భీకరమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్కు చెందిన పలు కీలక మిలిటరీ అధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా భారీ దాడులకు దిగింది. శుక్రవారం అర్ధరాత్రి టెల్ అవీవ్, జెరూసలెం లక్ష్యంగా ఇరాన్ మిస్సైళ్లతో విరుచుకుపడింది. ఆయా ప్రాంతాల్లో డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేసింది. శనివారం ఇరుదేశాలు మళ్లీ ఒకదానిపై ఒకటి డ్రోన్లతో విరుచుకుపడ్డాయి.

## తిరుమలలో శుక్రవారం రికార్డు స్థాయిలో
# శ్రీవారి భక్తులకు దర్శనం



తిరుమల,జూన్ 14,మనం న్యూస్: వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలలో భక్తుల తాకిడి మే నెల 15 వ తారీఖునుండి విపరీతంగా పెరిగింది. సాధారణంగా శుక్రవారం అభిషేక సేవ ఉన్న కారణంగా భక్తులకు దర్శన సమయం రెండు మూడు గంటలు పైగా తగ్గుతుంది.శుక్రవారం నాడు సాధారణంగా కేవలం 60 నుండి 65 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకుంటారు. అయితే ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ లో వివిధ టీటీడీ విభాగాల సిబ్బంది సమన్వయంతో ఈ ఏడాది మే మరియు జూన్ మాసాలలోని శుక్రవారాలలో దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు అదనంగా దర్శన భాగ్యం కల్పించడం జరిగుతున్నది.ఒక సారి దర్శన గుణాంకాలు పరిశీలిస్తే శుక్రవారాలైన మే 23న 74, 374 మంది, మే 30న 71,721 మంది, జూన్ 6న 72,174 మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించడం జరిగింది. జూన్ 13న రికార్డు స్థాయిలో 75,096 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం.

## పొదిలి వైకాపా రాళ్ల దాడి ఘటనలో మరో 15 మంది అరెస్ట్

పొదిలి: ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగింది. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో నిన్న 9మందిని అరెస్టు చేయగా.. ఇవాళ మరో 15 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు.

**బూచేపల్లి పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం..**

జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొందడంతో పాటు, కార్యక్రమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అనుమతి ప్రకారం కార్యక్రమం నిర్వహించలేదని, బారికేడ్లు తొలగించుకొని కార్యకర్తుల చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమశిక్షణ పాటించకపోవడం తదితర కారణాలు చూపుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని బూచేపల్లికి శుక్రవారం నోటీసులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటులో లేకపోవడంతో పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను దష్టిలో పెట్టుకొని బూచేపల్లి ప్రకటన విడుదల చేశారు.



## యోగాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి, జూన్ 14(మనం న్యూస్): యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇందిరా మైదానం ఇండోర్ మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో శనివారం జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహాచారి, పాల్గొని యోగా చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మనము గడిచిన మే 21 నుంచి జూన్ 21 తారీకు వరకు యోగాంధ్ర క్యాంపెన్ లో భాగంగా జూన్ 21 తారీఖున గౌరవ ప్రధానమంత్రి విశాఖపట్నం రానున్నారు అని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం భాగంగానే మూడు వారాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ని ప్రతి విలేజ్ వార్డ్‌లో ఉన్నటువంటి అందరిని కూడా మనము ప్రజల్ని రిజిస్ట్రేషన్ చేసి వాళ్ళని సుమారుగా జిల్లాలో 6200 వెన్యూలను గుర్తించి అక్కడ మనము ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈరోజు 14న పెద్ద ఎత్తున 21 తారీకు రిహార్ సెల్ కార్యక్రమం కింద ఇరవై తారీఖున మనం జిల్లాలో రెండు 6200 వెన్యూలను నియోజకవర్గం, జిల్లా పరిధిలో యోగా కార్యక్రమాలను యోగా ప్రోటోకాల్ కూడా ఆచరించడం జరిగింది అని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లోనూ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట పాఠశాల, కళాశాలలలోని కాలేజ్ పిల్లలు అందరు కూడా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొనీ ఉన్నారని అని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షలు సిటిజన్స్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరిని కూడా దశలు వారికి కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యోగా అనేది మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టూరిజం ఆర్‌డీ రమణ ప్రసాద్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలలో 85% అమలు చేశాం

- **ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తున్నాం**
- **ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అందిస్తున్నాం**
- **అన్ని పథకాల కింద యావరేజ్ గా ప్రతి కుటుంబానికి రూ. 1,04,000 అందించాం**
- **కొలుసు పార్థసారథి, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి**



విజయవాడ, జూన్ 14(మనం ప్రతినిధి): ఏడాది కాలంలో సూపర్ సిక్స్ లో హామీలను 85 శాతం వరకు అమలు పూర్తి చేశామని గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బందరు రోడ్డులో మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి సర్కార్ ఏడాది పాలనలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు తీసుకెళ్లుతున్నామన్నారు. గత ప్రభుత్వం వారసత్వంగా 10 లక్షల కోట్ల అప్పుల గంప మాకు అందించిందని, అయినా వెనక్కి తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఏడాది పాలనలో 85 శాతం అమలు చేసారన్నారు. ఇది మా ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా మా ప్రభుత్వం 15 శాతం అభివృద్ధి లక్ష్యంతో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

గత ప్రభుత్వంలో అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికి మాత్రమే అందించగా మా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రేపు, ఎల్లుండి కూడా తల్లుల ఖాతాల్లో డబ్బులు పడతాయన్నారు. తల్లికి వందనం పథకం ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదన్నారు. అసెంబ్లీకి రాని వారు దేశంలో కేవలం ఆ పార్టీలో మాత్రమే ఉన్నారన్నారు. ఒక వేళ వచ్చినా వాళ్ల సొంత పనుల కోసం వస్తున్నారు తప్ప ప్రజల సమస్యలు పట్టవన్నారు. తల్లికి వందనం డబ్బులు రెండు వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని అన్నారని దానికి లోకేష్ సవాల్ విసిరారని అందుకు సిద్ధమా అని అడిగారు. ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ. 34 వేల కోట్లు అందించామన్నారు.

గతంలో కంటే సంక్షేమ రంగానికి ఎక్కువగా నిధులు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ క్రింద రైతన్నకు ఈ నెలలోనే సాయం అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో యావరేజ్‌గా ప్రతి కుటుంబానికి రూ. 30,000 అందించగా, మేము ప్రతి కుటుంబానికి సూపర్ సిక్స్ ద్వారా రూ. 1.04 లక్షల రూపాయలు అందించామన్నారు. గత ప్రభుత్వంలో పిల్లల భవిష్యత్ గురించి కనీసం ఆలోచించలేదన్నారు. మేము వారి భవిష్యత్ గురించి ఆలోచించి రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని దాని ద్వారా దాదాపు 8 లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో మేనిఫెస్టో బైబిల్, ఖురాన్ అని, ప్రజలను గాలికి వదిలేచారని, వారి భవిష్యత్ గురించి ఆలోచించలేదన్నారు. తల్లికి వందనం, ఫీజ్ రియంబర్స్ మెంటు ఇస్తున్నామన్నారు. మేము పిల్లలును చదివించి వాళ్ళకు మంచి ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు అన్నీ అమలు చేస్తున్నామన్నారు. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేదించడం లేదన్నారు. గత ప్రభుత్వం అవగాహన రాహిత్యం తో ఈ పని చేసిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని దేవుడి నీ కోరుకుంటున్నామన్నారు.. ప్రభుత్వ సహకారంతో వారు చదువుకుని భయటకు వచ్చిన తరువాత వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు, అందుకు పెట్టుబడులు తెస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ అందిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు వల్ల రాష్ట్రం నుండి పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు పారిపోయారన్నారు.. అందులో అశోక్ లైలాండ్, అమర్ రాజా లాంటి తదితర సంస్థలు ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో సమాన సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తల్లికి వందనం లబ్ధిదారులైన తల్లులు, పిల్లలతో కలసి మంత్రి కేకు కట్ చేశారు.

# మామిడి రైతులకు అన్ని విధాల అండగా ప్రభుత్వం

- **నాణ్యమైన మామిడి కాయలను వివిధ ప్రవేట్ కంపెనీలకు రైతులు సరఫరా**
- **మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపేణ రూ. 168 కోట్ల నిధులు**
- **రాష్ట్ర వ్యవసాయ, సహకార అనుబంధ రంగాల శాఖ మంత్రి కే అచ్చెం నాయుడు**



చిత్తూరు,జూన్ 14(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి సబ్సిడీ రూపంలో 168 కోట్ల రూపాయలు చెల్లిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాఖ మంత్రివర్యులు అచ్చెం నాయుడు తెలిపారు. జిల్లాలో ఒక్కరోజు అనగా శనివారం పర్యటనలో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలంలో గొల్లమడుగు నందు మామిడికాయల నిల్వ ఉంచిన పండ్ల యూనిట్ను పరిశీలించుచున్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, హార్ట్ కల్చర్ సెక్రటరీ రాజశేఖర్ బాబు, ఆర్టికల్చర్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కంపెనీ నందు మామిడికాయ ప్రాసెస్ యూనిట్లను పరిశీలించారు. మామిడికాయ జ్యూస్ ఎలా తయారవుతాదో పరిశీలించారు అనంతరం పల్లూరు నందు మామిడి రైతులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి తెలుగు దేశ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆలోచనతో మామిడి రైతులను ఆదుకోవడానికి ఈరోజు కంపెనీలతో చర్చించి ఒక ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు వివిధ కంపెనీలు 8 రూపాయలకే కేజీ మామిడి పండ్లు ధర నిర్ణయించడం జరిగిందని 4 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల స్వేచ్ఛగా వారు పండించిన మామిడి పంటను, మండిళ్లలో గాని, మార్కెట్లో గాని అమ్ముకోవచ్చునని తెలిపారు, సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు చివరి కాయ వరకు విక్రయించుకోవచ్చునని, 2019వ సంవత్సరంలో జిల్లాలో మామిడి ధర తెలుగుదేశం ప్రభుత్వమే 7.50 పైసలకు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులు నాణ్యమైన మామిడికాయలను కంపెనీలకు సరఫరా చేయాలని ఆదేశించారు. మామిడి రైతులకు 168 కోట్ల రూపాయల సబ్సిడీ రూపంలో అందజేస్తున్నామని మంత్రివర్యులు తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేయుచున్నాడని తెలిపారు. రైతులు మార్కెట్ రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద మామిడికాయలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 22 మెట్రిక్ టన్నులు మామిడికాయలను కొనడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవంపై శ్రీప్రసన్న వేంకటేశ్వరుడి అభయం




తిరుపతి/ అప్పలాయగుంట, జూన్ 14,మనం న్యూస్: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 09.00 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు రథోత్సవంపై విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 7 గంటల నుండి 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి 8.41 గంటల నుండి 8.55 గంటల మధ్య రథారోహణం, 8.55 8.58 గం.ల మధ్య రథాగమనం నిర్వహించారు. 9 గంటల నుండి - 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు. సాయంత్రం 5.30 గంటల నుండి 6.30 గంటల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి 07.00 గంటల నుంచి 08.00 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు విహరించి భక్తులను ఆశీర్వదించారు.

**జూన్ 15న చక్రస్నానం, ధ్వజావరోహణం :**

జూన్ 15 ఆదివారం ఉదయం 08.00 గంటల నుండి 9.00 గంటల మధ్య పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి 9.15 గంటల నుండి 10.30 గంటల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి 10.45 గంటల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.00 గంటల నుంచి 5.00 గంటల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07.00 గంటల నుంచి 07.30 గంటల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ రథోత్సవం సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఘనంగా రక్తదాతల దినోత్సవం




తిరుమల, జూన్ 14(మనం న్యూస్): ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 34 మంది భక్తులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభారాణి, హెడ్ నర్స్ సావిత్రి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా కుమార మంగళం బిర్లా జన్మదిన వేడుక

- **కస్తూరి బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు**

తిరుపతి, జూన్ 14(మనం న్యూస్): ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా 58వ జన్మదిన వేడుకలు స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి , తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా కేక్ కట్ చేసిన అనంతరం 1000 మంది స్థానిక పేద ప్రజలకు అన్నదాన పంపిణీ కార్యక్రమం చేశారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు మాట్లాడుతూ పద్మ భూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లాజి 28 సంవత్సరాల వయసులోనే ఆదిత్య బిర్లా గ్రూప్ బాధ్యతల స్వీకరించి నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి అనేక రంగాలలో దాదాపు ప్రత్యక్షం గా 2 లక్షల మంది ఉద్యోగులు వారి సంస్థల్లో పనిచేస్తున్నారని మరియు పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి పనిచేస్తున్నారని,వారి పూర్వీకులు కూడా దేశ సేవ చేశారని, వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆ దేవదేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని, 2025 సంవత్సరానికి ది గ్లోబల్ లీడర్షిప్ అవార్డు పొందారని తెలియజేసారు. అలాగే గత 20 సంవత్సరములుగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నామని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి అలాగే పేద మహిళలకు అన్ని రకాల వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలియజేస్తూ, కోవిడ్ సమయంలో కూడా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ద్వారా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, తెలంగాణ గవర్నర్ ద్వారా కూడా అవార్డులు కూడా పొందామని తెలియజేస్తూ ఈ ట్రస్టు ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.అలాగే ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిటిడి బోర్డు మెంబర్ జి. భాను ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ పి.సి.రాయులు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని వారి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ,




పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా వ్యాపార రంగంలో విస్తరించినప్పటికీ సేవా కార్యక్రమాలు కూడా చేస్తుండడం గొప్ప విషయమని వారి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని తెలియజేస్తూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, డాక్టర్ పి.సి. రాయులు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు, ట్రస్టు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'స్విమ్స్' ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

తిరుపతి, జూన్ 14(మనం న్యూస్): శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఇమ్యూనో హెమటాలజీ మరియు ట్రాన్స్ ఫ్యూజన్ మెడిసిన్ (బ్లడ్ సెంటర్) విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉదయం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు ప్రపంచ రక్తదాతల దినోత్సవం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్, డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ముక్తేశ్వరయ్య ఆర్.ఎం.ఓ. డాక్టర్ కోటిరెడ్డి, బ్లడ్ సెంటర్ విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్ బాబు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ కార్డియాలజి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వనజాక్షమ్మ సంయుక్తంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదిన ఎ, బి, ఓ రక్త సమూహాలను కనుగొన్న కార్ల్ ల్యాండ్ స్టైనర్ జన్మదిన సందర్భంగా ప్రపంచరక్తదాతల దినోత్సవం జరుపుకుంటమని తెలిపారు. రక్తదానం చేసేందుకు ప్రజల్ని చైతన్యపరచడంతో పాటు



రక్తదానం చేసే విషయంలో ప్రజలకు సరైన అవగాన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న 18-60 సంవత్సరాల వయస్సు వున్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి అర్హులని తెలియజేశారు. రక్తదానాన్ని ప్రతి ఒక్కరు జీవనశైలిగా మార్చుకోవాలి. ప్రమాదాలు, ట్రామా రోగులలోనే కాకుండా అన్నీ సూపర్ స్పెషాలిటీ విభాగాలలో రక్తం అవసరం ఏర్పడింది. నేను ఎన్నిసార్లు రక్తదానం చేశానో తెలియదు కానీ ఓపెన్ హార్ట్ సర్జరీ చేసే ఒక సందర్భంలో పేషంట్‌కు రక్తం అవసరమైతే రక్తం ఇచ్చి సర్జరీ చేసే అవకాశం లభించింది. స్విమ్స్ బ్లడ్ సెంటర్ చాలా బాగా పనిచేస్తోంది. బ్లడ్ సెంటర్ విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్ బాబు వారి బృందానికి అభినందనలు తెలియజేశారు. స్వచంద రక్తదాన శిభిరాలు నిర్వహించే సంస్థలకు స్విమ్స్ ట్రైనింగ్ సెంటర్ గా ఎంపిక కాబడిందని తెలియజేశారు. స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏటా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుండగా, 40 లక్షల యూనిట్లు మాత్రమే మనకు దొరకుతుందన్నారు. దేశ జనాభాలో 50 శాతం మంది రక్తదానం చేయడానికి అర్హులే అయినప్పటి ప్రతి వెయ్యి మందిలో నలుగురే రక్తదానం చేస్తున్నారని అంచనా. దీంతో 70% మంది రక్తం దొరకక చనిపోతున్నారని తెలియజేశారు. చాలా మందికి రక్తదానంపై సరైన అవగాహన లేకపోవడమే రక్తం ఇవ్వకపోవడానికి కారణమని చెప్పవచ్చున్నారు. పురుషులు ప్రతి మూడు నెలలకొకసారి. స్త్రీలు ఆరు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చునని తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్నవారికోసం దేవవ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ రక్త కోష్ యాప్ ప్రవేశపెట్టిందని తెలియజేశారు. రక్తం దానం చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం, స్విమ్స్ పేషెంట్లకు అవసరమైనప్పుడల్లా స్వచ్ఛందంగా రక్తమును పలుమార్లు ఇచ్చిన రక్తదాతలను ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ అభినందించారు. మరియు 77 మంది రక్తదాతలకు సర్టిఫికేట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ వైద్యులు, టెక్నిషియన్లు, పారామెడికల్ సిబ్బంది, రక్తదాతలు, ఎం.ఎల్.టి. విద్యార్థిని. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

- **డీడీ నాగార్జున**



కాకినాడ, జూన్ 14 మనం ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కాకినాడ రామారావుపేటలోని జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బదిలీపై వెళ్తున్న ఉద్యోగుల సేవలను ఉన్నతాధికారులు, సిబ్బంది కొనియాడారు. డివిజనల్ పీఆర్వోగా పని చేస్తున్న పి.రవి డా.బిఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు, ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న జి.ధర్మరాజు ఏలూరు జిల్లాకు, రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్.పద్మ తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున, సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు సి.బాబురావు, ఇతర సిబ్బంది హాజరై బదిలీపై వెళ్తున్న ఉద్యోగుల సేవలను ప్రత్యేకంగా అభినందించి..శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీడీ నాగార్జున మాట్లాడుతూ కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో డివిజినల్ పీఆర్ఓగా పని చేస్తున్న పి.రవి, ఎవీఎస్ జి.ధర్మరాజు, రికార్డు అసిస్టెంట్ సిహెచ్.పద్మ ఇంత కాలం విశేష సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగుల జీవితంలో బదిలీలు సాధారణమని బదిలీపై వెళ్తున్న నూతన ప్రదేశంలో కూడా అధికారులను, మీడియా ప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. సానుకూల దృక్పథంతో మరింత అంకితభావంతో విధులు నిర్వర్తించి శాఖ ప్రతిష్ఠతను మరింత ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు సభలో సీనియర్ అసిస్టెంట్ బషీర్, పీఆర్ఓ ఎస్. అజయ్ మరియు కార్యాలయ సిబ్బంది ఎన్.సూరయ్య, ఆర్.ఎస్. కుమార్, భారతి, సిహెచ్. నరేష్, ఐ. నాగార్జున, గోపి కృష్ణ, మాధవ కృష్ణ, జె. సతీశ్ బాబు, సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొని, బదిలీపై వెళ్తున్న సహోద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రియల్ హీరో 'నాన్న'



అంతులేని ప్రేమతో
అంతంలేని ఆయుష్షు నీకివ్వాలని
అనుక్షణం తాపత్రయపడుతూ
అద్భుతమైన జీవితాన్ని
నీకు పరిచయం చెయ్యాలని

అత్యాశతో పగలు, రాత్రి
అలసట ఎరుగని శ్రామికుడు నాన్న
అంతులేని ప్రేమను పంచి, అందలం ఎక్కించి,
అట్టడుగులో తానుండి
నీ నవ్వును చూసి మురిసే పిచ్చోడు నాన్న

అపురూపమనే పదానికి
అందం అనే అబద్దానికి
అర్థం నిస్వార్థమైన తన బిడ్డలని
అలమరికలు లేని నీ స్వభావాన్ని
నీ విజయోత్సవంగా ఉత్సహించే
ప్రేమపిపాసి నాన్న

బరువు అనిపించినా నీ బలం తానై
బలహీనతలు వెంటాడుతున్నా
బాధ్యతను విడిచిపెట్టక
భక్తికి శక్తిని తోడుచేసుకొని తన జీవితమంతా
రంగరించి
బిడ్డలకు నేనున్నాననే గుండె నిబ్బరం నాన్న

అను నిత్యం కర్పూరంలా తాను కరిగిపోతూ
నవ్వులు వెదజల్లే విశ్వాసం నాన్న
ప్రతి కూతురుకి (కొడుకుకి) రియల్ హీరో నాన్న
ఈ రోజున ఎదిగిన ప్రతి కొడుక్కి జీరో నాన్న
నా దృష్టిలో అత్యంత విలువైన సంపద నాన్న
ఈ సృష్టిలో చిరకాల చిరంజీవి నాన్న

**- వాసి జ్యోత్స్న**
9866843005

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు **manamlekhalu@gmail.com** మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.
**- ఎడిటర్**

# గ్లైఫోసేట్ - జీవ విధ్వంసక విషం!



భూమిలో జీవానికి భూమిపై మానవాళికి పెనుముప్పుగా మారిన ఈ గడ్డి మందును పూర్తిగా నిషేధించని వ్యవస్థలు, వాడకంపై పరిమితిని విధించాయి, కానీ కొన్ని చోట్ల నిషేధం వున్నా, పరిమితులు వున్నా యేధేచ్ఛగా క్రయ విక్రయాలు, వాడకాలు జరుగుతున్నాయి. పుడమిలో జీవాన్ని హరించేది కలుపు కాదు, కలుపును చంపుతున్న మానవ చర్యలే. దానికి అధినాయకుడిగా మారినది గ్లైఫోసేట్ అనే నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్ ఫెర్టిలైజర్. ఇది వాడిన భూమిలో జీవం మిగలదు. ఇది ఉన్న చోట మట్టి శ్వాస తీసుకోలేదు, పంటల మీద పడితే మాడి పోతాయి, అది వాడిన గడ్డిని తినే మూగ జీవాలు మృత్యువాత పడతాయి, రైతులు, ప్రజలు తీవ్రమైన అనారోగ్యాల బారిన పడతారు.

**గ్లైఫోసేట్ అంటే ఏమిటి?**

గ్లైఫోసేట్ అనేది ఒక బ్రాడ్-స్పెక్ట్రం కలుపు నివారణ మందు. దీన్ని అమెరికాలోని ఒక ప్రముఖ కంపెనీ మొదటిసారిగా 1970లో 'రౌండప్' అనే బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తెచ్చింది. ఇది మొక్కలలోని 'ఈ పిస్‌పిసింతసిసే' అనే ముఖ్యమైన ఎంజైమ్‌ను నిరోధించి మొక్కల పెరుగుదల నిలిపేస్తుంది. దీన్ని ప్రధానంగా కలుపు మొక్కల కోసం వాడతారన్నప్పటికీ, ఇది పంట మొక్కలు, మట్టి జీవులపై కూడ తీవ్రమైన ప్రభావం చూపుతుంది.

రైతులు కూలీల ఖర్చు తగ్గించేందుకు గ్లైఫోసేట్‌ను విస్తృతంగా వాడుతున్నారు. కానీ దీని వలన వారు కలుపును చంపుతున్నట్టు కనిపించినా, భవిష్యత్తులో ఆరోగ్య ఖర్చులు, భూమి నష్టాలు, దిగుబడి తగ్గుదల వంటివి మరింత నష్టం తెస్తున్నాయి. 2023లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధ్యయన ప్రకారం, గ్లైఫోసేట్ పిచికారి చేయడమే కారణంగా నెలకు సగటున 12 మంది రైతులు తీవ్రంగా అనారోగ్యానికి గురవుతున్నారు. ఎయిమ్స్ నివేదిక ప్రకారం గ్లైఫోసేట్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భస్థ శిశువుల అభివృద్ధిలో లోపాలు 18 శాతం పెరిగాయి.

గ్లైఫోసేట్ వల్ల మట్టిలోని ఫంగై, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు నశించి, హ్యూమస్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఇది కార్బన్ నిల్వల తగ్గుదలకు దారితీసి, గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాన్ని పెంచుతుంది. దీని వలన వాతావరణ మార్పులకు ఇది పరోక్షంగా కారకమవుతుందని యునైటెడ్ నేషన్స్ ఐపిసిసి 2022 నివేదికలో స్పష్టం చేసింది. ఈ హెర్బిసైడ్ వినియోగం గణనీయంగా పెరగడం వల్ల వాతావరణంపై దుష్ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**భారతదేశంలో గ్లైఫోసేట్ ప్రస్థానం**

భారతదేశంలో గ్లైఫోసేట్ అనధికారికంగా తీవ్రంగా ప్రమాదకరమైన రసాయనంగా గుర్తించబడినా, ఇప్పటికీ ఇది గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా లభిస్తోంది. 2022 నవంబరులో కేంద్రం పాక్షిక నిషేధాన్ని ప్రకటించినా, అది కేవలం నామమాత్రమే. వ్యవసాయ శాఖకి చెందిన పలు రాష్ట్ర శాస్త్రవేత్తలు దీని వినియోగాన్ని నివారించకపోగా పరోక్షంగా ప్రోత్సహిస్తూ కనిపించడం శోచనీయం.రైతు వినాశనానికి, పిల్లల ఎదుగుదలకు నష్టం వాటిల్లుతుందనే స్పృహ లేకపోవడం బాధాకరం. అంతే కాకుండా ఈ రసాయనాన్ని విరివిగా వాడడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడుల విషయంలో అపార నష్టాన్ని కలుగజేస్తాయని తెలిసి కూడా ఆ గ్లైఫోసేట్ మీద నియంత్రణ లేకపోవడం ఆశ్యర్యకరమైన విషయం. వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేసే ఈ రకమైన మందులను వెంటనే నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

**ప్రపంచ దేశాల గ్లైఫోసేట్ నిషేధాలు - తాత్కాలిక బంధనాలు**

శ్రీలంకలో 2015లో గ్లైఫోసేట్ నిషేధం. సికెడియూ (క్రానిక్ కిడ్నీ డిసీస్ ఆఫ్ అన్నోన్ ఆరిజిన్) పెరగడంతో నిషేధం విధించారు. కానీ అది ఎంతో కాలం కొనసాగలేదు జర్మనీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్ వంటి దేశాలు 2025 లోపే గ్లైఫోసేట్ నిషేధానికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి.




అమెరికాలో 2018లో కాలిఫోర్నియాలో మొదటిసారి కంపెనీపై కేసు నెగ్గిన రైతుకు 289 మిలియన్ డాలర్లు నష్టపరిహారం చెల్లించారు. అమెరికాలో ఇప్పటి వరకు 100,000కి పైగా కేసులు దాఖలయ్యాయి.

కెనడాలో ఫుడ్ ఇన్స్పెక్షన్ ఏజెన్సీ గ్లైఫోసేట్ అవశేషాలు ఆహార పదార్థాల్లో మించిపోతున్నాయని హెచ్చరికలు జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో తాత్కాలిక నిషేధం విధించినా మార్కెట్లలో బహిరంగంగా గ్లైఫోసేట్ లభిస్తోంది. రాష్ట్రాలకు శాశ్వత నిషేధానికి అధికారం లేకపోవడమే దానికి ప్రధాన కారణం. కేరళ, సిక్కిం లాంటి రాష్ట్రాలు మాత్రం రాజకీయ సంకల్పంతో శాశ్వత నిషేధం అమలు చేయగలిగాయి.

**గ్లైఫోసేట్ మానవ ఆరోగ్యంపై ప్రభావాలు**

WHO కి చెందిన ఇంటర్నేషనల్ ఏజెన్సీ పర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ 2015లో గ్లైఫోసేటును'ప్రాబబుల్ హ్యూమన్ కార్సినోజెన్ (గ్రూప్ 2ఏ)'గా ప్రకటించింది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

దీని వల్ల క్యాన్సర్, గర్భస్థ శిశువుల లోపాలు, నాడీ వ్యవస్థ లోపాలు, శ్వాస సమస్యలు, చర్మ సమస్యలు, అలర్జీలు, మూత్రపిండాల సమస్యలు, కాలేయ సమస్యలు ఎక్కువై మానవ వినాశనానికి దారి తీస్తుంది.


**ఇది కేవలం ఆరోగ్య సమస్య కాదు - ఇది సామాజిక న్యాయ పోరాటం!**

విషపదార్థాన్ని తక్కువ ఖర్చు, తక్కువ శ్రమ అంటూ విక్రయించడం రైతుల ఆర్థిక, శారీరక జీవితాలను చీకట్లో నెట్టివేస్తోంది. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, పరిశోధన సంస్థలు రైతుల అభివృద్ధికి మార్గం చూపించాల్సిన బాధ్యతను వదిలి కార్పొరేట్ కంపెనీల ఒత్తిడివల్ల వదిలేస్తున్నారు

గ్లైఫోస్పేట్ శాశ్వత నిషేధం విధించకపోతే ఎన్నో దుష్ప్రభావాలు తలెత్తుతాయి. దీని నివారణకు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలి. రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వాలు పూనుకొని జీవ, సేంద్రియ కలుపు నివారణ పద్ధతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలి. రైతు శ్వాస బతికుండాలంటే, మట్టిలో జీవం కొనసాగాలంటే, భవిష్యత్ పంటల భద్రత కోసం గ్లైఫోసేట్కు శాశ్వతంగా చరమగీతం పలకాలి. ఒక రైతు కాదు,ఒక మట్టి కాదు ఒక తరం కాదు, దేశ భవిష్యత్తే ప్రమాదంలో ఉంది. ఇప్పటికైనా రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర పాలకులు, శాస్త్రవేత్తలు కలసి జీవ రక్షణ యజ్ఞం ప్రారంభించాలి. భూసారాన్ని కాపాడండి-జీవ విధ్వంసక రసాయనాలను నిషేధించండి. దేశ ప్రగతికి బాటలు వేయండి.

**- జి. అజయ్ కుమార్**

# ఆర్థికంలో ప్రగతి.. ఆదాయం అంతంత!



సుమారు 4.2 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం రూపాంతరం చెందింది. జపాన్ ను వెనక్కి నెట్టి అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానాన్ని ఆక్రమించింది. మరి కొన్నేళ్లలో జర్మనీని సైతం అధిగమించే అవకాశముంది. అయితే ఇది ఒకవైపు మాత్రమే. మరోవైపు నామినల్ పర్ క్యాపిటా జీడీపీలో మాత్రం భారత్ తీవ్రంగా వెనకబడి ఉంది. 196 దేశాలతో పోల్చుకుంటే 143వ స్థానంలో ఉంది. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం భారత దేశ తలసరి ఆదాయం 2,880 డాలర్లు మాత్రమే. అంటే సుమారు రెండున్నర లక్షల రూపాయలు. జీడీపీలో టాప్-5లోని దేశాల్లో ఉన్న తలసరి ఆదాయం కంటే ఇది ఎంతో తక్కువ.

**పర్ క్యాపిటా జీడీపీలోఎంతో దూరం**

టాప్-5జీడీపీ దేశాల్లో ఉన్న పర్ క్యాపిటా జీడీపీతో పోల్చుకుంటే భారతదేశం ఎంతో వెనకబడి ఉంది. 30.34 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో మొదటి స్థానంలో ఉన్న అమెరికా.. 89,108 డాలర్ల (సుమారు రూ. 75 లక్షలు) పర్ క్యాపిటా జీడీపీతో తలసరి ఆదాయంలో 12వ స్థానంలో ఉన్నది. 19.53 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో రెండో స్థానంలో ఉన్న చైనా 13,657 డాలర్ల (సుమారు రూ. 11.65 లక్షలు)తో తలసరి ఆదాయంలో 70వ స్థానంలో ఉన్నది. 4.92 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో మూడో స్థానంలో ఉన్న జర్మనీలో పర్ క్యాపిటా జీడీపీ 55,952 డాలర్లు (రూ.47.67 లక్షలు) కాగా, తలసరి ఆదాయంలో ఆ దేశం 19వ స్థానంలో ఉన్నది. అదే భారతదేశానికి వస్తే 4.187 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో నాలుగో స్థానంలో ఉండగా, పర్ క్యాపిటా జీడీపీ మాత్రం 2,897 డాలర్లు (రూ. 2.5 లక్షలు) మాత్రమే. ప్రపంచ ర్యాంకింగ్ లో 143వ స్థానంలో ఉంది. మరోవైపు ఇటీవల భారత్ అధిగమించిన జపాన్ 4.186 ట్రిలియన్ డాలర్లు కాగా, ఆ దేశం 34,146 డాలర్ల (సుమారు రూ. 28.92 లక్షలు)తో పర్ క్యాపిటా జీడీపీలో 28వ స్థానంలో ఉండడం గమనార్హం. దీంతో జీడీపీ ఆధారంగా దేశాల ఆర్థిక వ్యవస్థలను పోల్చడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.




**ఆర్థిక అసమానతలు..**

మొదటి నుంచి భారతదేశంలో ఆర్థిక అసమానతలు వెంటాడుతున్నాయి. హారూన్ ఇండియా రిచ్ లిస్ట్ అంచనా ప్రకారం భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉన్నది. అదే సమయంలో 50 శాతానికి పైగా దేశ జనాభా రోజుకు రూ. 300 కంటే తక్కువ ఆదాయం పొందుతున్నది. భారతదేశంలో ఒక శాతం జనాభా వద్ద 40 శాతం సంపద పోగుబడి ఉంటే.. 50 శాతం జనాభా వద్ద ఆరు శాతం సంపద మాత్రమే ఉన్నది. పది శాతం జనాభా 57 శాతం ఆదాయాన్ని పొందుతుండగా, దిగువన ఉన్న 50 శాతం జనాభా 13 శాతం ఆదాయాన్ని మాత్రమే పొందుతున్నది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ తలసరి ఆదాయంలో తీవ్ర వ్యత్యాసం ఉన్నది. పట్టణ ప్రాంతాల్లో తలసరి ఆదాయం రూ. 4 లక్షల వరకు ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో అది రూ. 1.30 లక్షలు మాత్రమే.

**జీడీపీ లెక్కింపు ప్రామాణికతపై అనేక అనుమానాలు**

జీడీపీ లెక్కింపు ప్రక్రియ ప్రామాణికతపై అనేక అనుమానాలు ఉన్నాయి. మార్కెటేతర కార్యకలాపాలు, సెకండ్ హ్యాండ్ వస్తువుల అమ్మకాలు, ఇంకా అనేక రకాల కార్యకలాపాలు జీడీపీలో ఉండవు. రిజిస్టర్డ్ మార్కెట్లకు రాని వ్యవసాయ ఉత్పత్తులు అందులోకి రావు. జీడీపీని లెక్కించాలంటే వినిమయ వ్యయం, ప్రభుత్వ వ్యయం, పెట్టుబడి వ్యయం, నికర ఎగుమతులను లెక్కలోకి తీసుకుంటారు. అత్యధిక శాతమున్న అసంఘటిత రంగాన్ని ఇందులో లెక్కలోకి తీసుకోరు. ఇంకా చాలా రంగాలు జీడీపీ గణాంకాల్లో ప్రతిఫలించవు. దీంతో జీడీపీ పెరిగినా.. ఖర్చు చేయగలిగే ఆదాయం పడిపోవచ్చు. ప్రజల జీవితాలతో సంబంధం లేకుండా సంపద సృష్టి జరగవచ్చు. జీడీపీ పెరుగుదలను కొన్ని దేశాలు సంపద సృష్టిగా ప్రచారం చేసుకున్నా.. సగటు జీడీపీ పెరుగుదల పురోగతి కాకుండా తిరోగమనం కూడా కావచ్చు.

**ఇతర సూచికలపై ఆధారపడాల్సిందే..**

దేశ ప్రగతికి జీడీపీని పూర్తి స్థాయిలో కొలమానంగా భావించలేం. అయితే దీన్ని పూర్తిస్థాయిలో కూడా కొట్టిపారేయలేం. దేశ ఆర్థిక సగటును చూడాలంటే జీడీపీ ఒక ముఖ్యమైన సూచిక అని, భవిష్యత్ విధానాలను రూపొందించటానికి ఉపయోగపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతారు. అయితే జీడీపీ అనేది ఉత్పత్తి ద్వారా వస్తున్న సంపదను మాత్రమే లెక్కిస్తుంది. కానీ ఆ సంపద ఎవరికి, ఎందరికి చేరిందనేది మాత్రం చెప్పదు. జీడీపీ లెక్కల ద్వారా సంపద సృష్టి జరిగి అందరూ లాభపడతారని భ్రమ కలిగిస్తారు. దీంతో జీడీపీ దాస్తున్న విషయాలను తెలుసుకోవాలంటే ఇతర సూచికలపై ఆధారపడాల్సిందే. ఆకలి, శాంతి, పర్యావరణ పనితీరు, వాయు కాలుష్యం, లింగ అసమానత, మానవ అభివృద్ధి తదితర సూచికలను పరిగణనలోకి తీసుకుంటేనే ఆ దేశ నిజమైన అభివృద్ధిని లెక్కించవచ్చు. అప్పుడే దేశ ప్రగతిని పూర్తిస్థాయిలో తెలుసుకునే అవకాశముంటుంది.

**- మహమ్మద్ ఆరిఫ్**
7013147990

## కల్ప తరువు

దివి నుంచి భువికి
వర్షాన్ని రప్పించెదను
జీవకోటికి దాహార్తి తీర్చెదను
సమస్థ జీవరాసులకి
ప్రాణ వాయువును అందించి
వాటి మనుగడకి దోహదపడెదను
మీకు మంచి ఫలాలును అందించి
మీ ఆకలిని తీర్చెదను
మీ ఇంట్లో వంట కొరకు
వంట చెరకునై మండెదను

నా కర్రలతో మీకు నివాసన్ని ఏర్పరచి
మీకు ఒక గూడు నిచ్చెదను
దారిలో వెళ్ళే బాటసారులకి నీడనిచ్చి
నా ఒడిలో హాయిగా సేద తీర్చెదను
నా పువ్వుల్లోని మకరందం స్వీకరించి
తేనెటీగలు మీకు తేనెనిచ్చును
ఎన్నో రకాల పక్షులకి
నా గూటిలో ఆవాసాన్నిచ్చెదను

వృద్ధాప్యంలో మీ చేతిలో ఊతకర్రనై
మిమ్మల్ని ముందుకు నడిపించేది నేనే
మీరు కాలం చేశాక
మిమ్మల్ని పాడెనై కాటికి మోసేది నేనే
మీ చితిలో కాలే ఆఖరి కట్టెను నేనే
మీరు నన్ను రక్షిస్తే
జననం నుంచి మరణం వరకు
సదా మీ వెన్నంటే ఉంటా

**- కోనేటి నరేష్**
8499847863

# సంక్షోభంలో సంతానోత్పత్తి



ప్రపంచ జనాభా 8.2 బిలియన్లు ఉండగా, అందులో అత్యధిక జనాభా కలిగిన భారతదేశ జనాభా 2025లో 1.4639 బిలియన్లు లేదా 146.39 కోట్ల జనాభాకు చేరిందని, దేశ మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫర్టిలిటీ రేట్) భర్తీ రేటు లేదా రిప్లేస్మెంట్ రేటు కన్న తక్కువగా నమోదు అవుతున్నదని, ఈ సంతానోత్పత్తి రేటు క్షీణత రానున్న సంక్షోభానికి కారణం అవుతుందని ఐక్యరాజ్యసమితి తాజాగా విడుదల చేసిన 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాప్యూలేషన్ (ఎస్ఓడబ్ల్యూపి) నివేదిక స్పష్టం చేస్తున్నది. ఈ తాజా మార్పులతో దేశ జనాభా సంఘటనం, సంతానోత్పత్తి, ఆయుర్దాయాలు ప్రభావితం కావడంతో జనాభా మార్పులకు ఆస్కారం ఏర్పడనుంది. భారత భర్తీ చేసే సంతానోత్పత్తి రేటు 2.1 ఉండగా, నేడు భారత సంతానోత్పత్తి రేటు 1.9 వరకు పడిపోవడం జరిగింది. అనగా ప్రతి సగటు మహిళకు జీవితకాలంలో జనాభా స్థిరత్వానికి అవసరమైన సంతానం కన్న తక్కువ సంతానం కలుగుతున్నదని విశ్లేషించారు. 1960లో సగటున ప్రతి మహిళకు ఆరుగురు సంతానం, 1970లో ఐదుగురు సంతానం ఉండే వారని, నేడు ప్రభుత్వం తీసుకున్న కుటుంబ నియంత్రణ ఫలితాల మూలంగా 1.9కు పడిపోయిందని తెలుస్తున్నది.

**అత్యధిక జనాభా కలిగిన 10 ప్రపంచ దేశాలు:**

నేడు భారత జనాభా 146.39 కోట్లు ఉండగా, చైనా జనాభా 141.61 కోట్లు, అమెరికా 34.73 కోట్లు, ఇండోనేషియా 28.57 కోట్లు, పాకిస్థాన్ 25.52 కోట్లు, నైజీరియా 23.75 కోట్లు, బ్రెజిల్ జనాభా 21.28 కోట్లు, బంగ్లాదేశ్ 17.57 కోట్లు, రష్యా జనాభా 14.40 కోట్లుగా నమోదు అయ్యాయి. 233 ప్రపంచ దేశాల జాబితాలో అతి తక్కువ జనాభా 501 మందితో 'హోలీ సీత' అనబడే దేశం చివరన నిలిచింది. ప్రపంచ జనాభా 820 కోట్లలో 33.33 శాతం జనాభా 14 దేశాల్లోనే ఉందని గమనించారు.



**సంతానోత్పత్తి రేటు తగ్గుదలకు కారణాలు:**

సంతానోత్పత్తి రేటు తగ్గడానికి కారణాలుగా ఆర్థిక అడ్డంకులు (40 శాతం), ఉద్యోగ అభద్రత(21 శాతం), స్వంత గృహం లేకపోవడం(22 శాతం), పిల్లల అభద్రత(18 శాతం) లాంటి నిర్మాణాత్మక సవాళ్లు, సామాజిక లేదా పార్ట్‌నర్ ఒత్తిడిలు(19 శాతం), వాతావరణ మార్పులు, రాజకీయ అస్థిరత, ఒంటరితనం, లింగ మార్పులు, కులాలు, ఆదాయాలు లాంటివి ఆధునిక ఆందోళనలు కారణం అవుతున్నాయి. అందరికీ గర్భనిరోధక ఔషధాల అందుబాటు, సురక్షిత గర్భస్రావం, సంతానలేమికి వైద్యం, విద్య, గృహ నిర్మాణం, శిశు సంరక్షణ లాంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించడంతో సంతానోత్పత్తి రేటు 1.9కు పడిపోవడం జరిగింది. ఉత్తమ విద్యా వసతులు, ఆరోగ్య భద్రతలతో 1970 నుంచి 2025 వరకు సంతానోత్పత్తి రేటు 5 నుంచి 2కు పడిపోవడం జరిగింది. నేడు అఫ్ఘానిస్థాన్లో సంతానోత్పత్తి రేటు 4.7, పాకిస్థాన్లో 3.5, బంగ్లాదేశ్లో 2.1, భారత్, నేపాల్, శ్రీలంకల్లో 1.9, భూటాన్‌లో 1.4, చైనాలో 1.0గా నమోదు అయినట్లు నివేదిక స్పష్టం చేసింది.

భారత జనాభాలో 0 - 14 ఏండ్ల వారి జనాభా 24 శాతం, 10-19 వయస్సున్న వారి జనాభా 17 శాతం, 10-24 ఏండ్ల వయస్సున్న వారి జనాభా 26 శాతం ఉండడంతో యువభారత పేరు నిలిచి పోతున్నట్లు తెలుస్తున్నది. దేశ జనాభాలో 68 శాతం మంది వయస్సు 15-64 మధ్య ఉందని, వీరు ఉత్పాదక రంగంలో పని చేసే వయస్సు ఉన్న వారని, వారందరికీ అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులు ఇవ్వడానికి తగు కృషి జరగాలని నివేదిక తెలిపింది. దేశంలో 65 పైన వయస్సు ఉన్న వారి జనాభా 7 శాతం మాత్రమే ఉందని, రానున్న దశాబ్దంలో సగటు ఆయుర్థాయం పెరగనుందని గమనించారు.

రానున్న నాలుగు దశాబ్దాల్లో దేశ జనాభా 1.7 బిలియన్ల వరకు పెరిగి తర్వాత తగ్గుముఖం పట్టవచ్చని తెలుస్తున్నది. భారత పురుషుల సగటు ఆయుర్దాయం 71 ఏండ్లు, మహిళల ఆయుర్దాయం 74 ఏండ్లుగా ఉన్నాయి.

**- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

## మత్తు మాయలో యువత

ఇప్పటి యువతను కబళిస్తున్న అత్యంత ప్రమాదకర వ్యసనాల్లో మత్తుమందుల (డ్రగ్స్) వినియోగం అగ్రస్థానంలో ఉంది. సరదాగా మొదలైన ఈ అలవాటు చివరకు జీవితాన్ని, కుటుంబాన్ని, భవిష్యత్తును తుడిచిపెట్టే శాపంగా మారుతోంది. మద్యం, ధూమపానాలకన్నా ప్రమాదకరమైన ఈ మత్తుపదార్థాలు నరాలపై ప్రభావం చూపి, వ్యక్తిత్వాన్ని మారుస్తాయి.

ప్రపంచవ్యాప్తంగా 185 మిలియన్ల మందికిపైగా డ్రగ్స్ బానిసలవుతున్నారు. భారతదేశంలో గంజాయి, హెరాయిన్, ఎల్ఎస్డీ, బ్రౌన్షుగర్ వంటి పదార్థాల వినియోగం వేగంగా విస్తరిస్తోంది. వీటి వలన యువత మానసిక, శారీరక స్థాయిలో తీవ్రంగా దెబ్బతింటున్నారు. కెరీర్ నాశనం, కుటుంబ సంబంధాల విరూపత, ఆత్మహత్యల పెరుగుదల - ఇవన్నీ ఈ మత్తు వ్యసనపు పర్యవసానాలు.

డ్రగ్స్ ముఠాలు నగరాల కాలేజీ, పాఠశాలల పరిసరాల్లోనూ చురుగ్గా పని చేస్తున్నాయి. విద్యార్థులు, యువత వీటి బారిన పడుతున్నారు. మానసిక స్థిరత్వం కోల్పోయి యువకులు నేరాలవైపు మళ్లుతున్నారు. మాఫియా ముఠాలు డ్రగ్స్ విక్రయించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నాయి.

భారత ప్రభుత్వం ఎన్డీపీఎస్ చట్టం కింద డ్రగ్స్ ఉత్పత్తి, వినియోగం, నిల్వ, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటోంది. గంజాయి, హెరాయిన్ వంటివి కలిగి ఉన్నా నేరమే. స్వచ్ఛంద సంస్థలు, మీడియా మాధ్యమాలు జాగృతి కార్యక్రమాలు చేపడుతున్నాయి.

యువత తాము బానిసలవుతున్న మత్తు మాయాజాలాన్ని గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి. డ్రగ్స్కు గుడ్బై చెప్పి, ఆరోగ్యవంతమైన జీవనానికి స్వాగతం పలకాలి. ఈ మత్తు పదార్థాలు ఆరోగ్యాన్నే కాదు, ఆశల్నీ, భవిష్యత్తును ఛిద్రం చేస్తాయి. ఈ విషవలయం నుంచి బయటపడేందుకు ఇప్పుడు ఒక అద్భుతమైన అవకాశం

**- సి.హెచ్. ప్రతాప్**

# కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

- పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**తిరుపతి,జూన్ 14,మనం న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ శాఖ మంత్రి గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మున్సిపల్ అధికారులు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసీని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారు అని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, అలాగే 2014-19 సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారనీ 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. అందులో భాగంగా పలు సార్లు సమావేశాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని ఇంకనూ రాబోయే మూడు నెలలలో 35 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మన తిరుపతి జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని వాళ్లు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అయితే రోజుకు వారు 2700 టన్నులు క్లియర్ చేయాల్సి ఉందనీ, ఏవైతే మున్సిపాలిటీలలో రోజువారీగా క్లియర్ చేయవలసిన లెగసీకన్నా తక్కువ చేస్తున్నారో సమీక్షించినప్పుడు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కు రావడం జరిగింది తెలిపారు. పవర్ కనెక్షన్ లేదని కంపెనీ వారి తెలుపుతున్నారని, జనరేటర్ మీద చేపడుతున్నారని సమస్యను క్లియర్ చేయాలని తెలుపగా జెసి గారిని ఫాలో అప్ చేయాలని ఆదేశించామని, నాలుగైదు రోజుల్లో పవర్ కనెక్షన్ ఇస్తామని ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ తెలిపారని అన్నారు. ఈ లెగసి క్లియరెన్స్ కార్యక్రమంలో కృషి చేస్తున్న అధికారులందరినీ మరియు కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అందరిని అభినందిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలు కోరుకునేది ఏమంటే త్రాగడానికి స్వచ్ఛమైన నీరు, రోజువారిగా వచ్చే చెత్తను సాలిడ్ వేస్ట్ ను తొలగించడం, టాయిలెట్స్ నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ ను క్లియర్ చేయడం, వర్షాలు వస్తే నీటిని బయటకు పోయేలా చేయడం, చక్కటి రోడ్లు, డ్రెయిన్లు కావాలని ప్రతి పౌరుడు కోరుకుంటారని అన్నారు. పార్కులు, సెంటర్ డివైడర్లు, మంచి స్కూల్లు, హాస్టళ్లు కావాలని ప్రజలు కోరుకుంటారు అన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ఉన్నామని, లోటు బడ్జెట్ తో ఉన్నా కూడా అనేక హామీలను అమలు చేశామని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని, నిన్న ఒక్కరోజే పదివేల కోట్ల రూపాయలను తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరినీ చదివించడానికి ఒక్కొకరికి 15 వేల రూపాయల వంతున నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ఈ నెలలోనే మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20 వేల రూపాయలను అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.6000 ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ 14000 రూపాయలు మూడు దఫాలుగా ఇచ్చే నేపథ్యంలో మొదటి దశ డబ్బును ఈ నెలలో ఇస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పట్టణాలలోని రెండు లక్షల 25 వేల మంది పేదల ఆకలి తీరుస్తున్నమని తెలిపారు. నాణ్యమైన భోజనం అయిదు రూపాయలకే రుచికరంగా అందిస్తున్నామని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. రానున్న కాలంలో ఈ రాష్ట్రంలోని 240 అన్నా క్యాంటీన్లే కాకుండా మరిన్ని 70 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మనిషికి స్వచ్ఛమైన నీరు అందించాలని, పలు రకాల జబ్బులు కలుషితమైన నీరు నుంచి వస్తాయని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కొళాయి ద్వారా అందించే అభివృద్ధి స్కీం ఏషియన్ ఇన్వెస్ట్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం 5350 కోట్ల కార్యక్రమం 2019 సంవత్సరం 70 శాతం కేంద్రం, 30% రాష్ట్రం వాటా ఉంటుందని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన కేంద్ర నిధులు నిలిచిపోయాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. అలాగే స్వచ్ఛాంధ్రపై కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పనితీరుతో అన్ని కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, తిరుపతి జిల్లాలోని రామాపురం డంపింగ్ యార్డ్ ను పరిశీలించుటకు మునిసిపల్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా పరిశీలించుటకు వచ్చారని మొన్ననే ఢిల్లీలో వేస్ట్ మేనేజ్మెంట్ పై పరిశీలించి అధికారులతో మాట్లాడి మన రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవకాశాలపై పరిశీలిస్తున్నారని తెలిపారు. రామాపురం డంపింగ్ యార్డ్ నందు వేస్ట్ టు ఎనర్జీ తయారీ చెత్త నుండి సంపద సృష్టి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ గోమతి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి/ అప్పలాయగుంట,జూన్ 14, మనం న్యూస్:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 7.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించారు. సా. 5.30 - 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. రాత్రి 07.00 - 08.00 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.

**జూన్ 15న చక్రస్నానం, ధ్వజావరోహణం:**

జూన్ 15 ఆదివారం ఉదయం 08.00- 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి 9.15 - 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.00- 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07.00 - 07.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## ఆకాష్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు

### ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటిన - ఆకాష్ విద్యార్థులు




**తిరుపతి,జూన్ 14,మనం న్యూస్:** జాతీయ స్థాయి పరీక్ష నీట్ 2025 ఫలితాలలో తిరుపతికి చెందిన పలువురు ఆకాష్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. ఈ మేరకు సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్, ఏరియా సేల్స్ హెడ్ మోడేమ్ నరసింహులు, ఏరియా ఆపరేషన్ హెడ్ అర్జున్ వడ్డే మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో 2, 3, 5, 9 ,10 ర్యాంకులను వరుసగా కైవసం చేసుకోగలిగినట్టు పేర్కొన్నారు. ప్రతి ఏటా నీట్ లో ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఆకాష్ విద్యాసంస్థల ముందంజలో ఉంటాయని పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు తమ ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ తిరుపతి నుంచి సుమారు 300 మంది శిక్షణ పొందగా 50 మంది వరకు ఉత్తమ ర్యాంకులు సాధించి మెడికల్ సీట్స్ పొందేందుకు అర్హత సాధించినట్టు పేర్కొన్నారు. 1000 లోపు ర్యాంకులు 9 మంది తమ విద్యార్థులు సాధించారని తెలిపారు. ఆకాష్ విద్యాసంస్థల ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన వైష్ణవి, లోహిత్ వర్మ, వెంకటాదిత్య, టి లహరి, పార్థకీర్తి, మణికంఠ ,రోహిణి ,మానస, శ్రీజ నాయుడు లను ఈ సందర్భంగా ఘనంగా అభినందిస్తూ వారికి మెమెంటోళ్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆకాష్ విద్యాసంస్థల చీఫ్ అకాడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాతూ తెలుగు రాష్ట్రాల నుంచి అల్ ఇండియా రాంక్ 297 కే నిఖిల్ సాయి , 479 ఎం కునాల్, 557 రుత్విక్ జోషి, 620 తేజేశ్వర్ కృష్ణ మూర్తి సాధించారని పేర్కొన్నారు. ఈ అభినందన సభలో సంస్థ ఫ్యాకల్టీ సభ్యులు, అడ్మిన్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది

### దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..?
### భూములు కొట్టేయడానికి ఆలయాలు ధ్వంసం చేస్తారా..?
### అసలైన దోషులను వదిలేయడం దేనికి సంకేతం..?
### ఆలయాల విధ్వంసంపై చెవిరెడ్డి మోహిత్రెడ్డి ఫైర్

**తిరుపతి రూరల్,జూన్ 14,మనం న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది.. మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా బరితెగించింది.. ఆ మాఫియాను నడిపిస్తున్న ఏకైక వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని.. ఆయనకు తెలియకుండానే ఆలయాలు ధ్వంసం జరిగాయా..? అలాగే అయితే కనీసం చూడటానికి కూడా ఎందుకు రాలేదు.. స్థానికులు మీకు ఓట్లు వేసింది పురాతన ఆలయాలను ధ్వంసం చేయించడానికా..? దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..? భూములు కొట్టేయడానికే కదా ఆలయాలు ధ్వంసం చేస్తోంది.. ఆలయాల విధ్వంసంలో అసలైన దోషులను వదిలేయడం దేనికి సంకేతం..'' అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుచానూరు పంచాయతీ దామినేడు గ్రామం సమీపంలోని పురాతన కాలం నాటి నాగాలమ్మ ఆలయాన్ని టీడీపీకి చెందిన క్రిష్ణమూర్తినాయుడు, ఆయన అనుచరులు అర్ధరాత్రి ధ్వంసం చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధ్వంసం చేసిన ఆలయం వద్ద నిరసనకు దిగారు. ఆ గ్రామస్తులకు మద్దతుగా వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్రెడ్డి నిలబడి ఆలయాల విధ్వంసంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలు ఎందుకు ఓట్లు వేశామా..? అని బాధపడే పరిస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. మొన్న తిరుచానూరు పంచాయతీ పార్టీ అధ్యక్షుడు కిషోర్రెడ్డి వారాహి అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేస్తే ఆయనపై కేసులు పెట్టి అరెస్టు చేయకుండా వదిలేయడం, సంబంధం లేని వ్యక్తులను కేసులో పెట్టి అరెస్టు చూపించడం ఎంత వరకు న్యాయం..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టుగా అధికారులు, అధికార పార్టీ నేతలు ప్రజల ఆస్తులను దోచేస్తున్నారని విమర్శించారు.



**అధికారులకు తెలిసే జరుగుతోంది**

ఆలయాలు విధ్వంసం మండల స్థాయిలో వున్న అధికారులకు అన్నీ తెలిసే జరుగుతోందన్న అనుమానం చెవిరెడ్డి మోహిత్రెడ్డి వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు మోహన్లు అక్రమార్కులకు వంతపాడుతూ ఆలయాల విధ్వంసంకు సహకరించి వుంటారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు దేవాలయాలకు కూడా రక్షణ కరువైందన్నారు. వారాహి అమ్మవారి భక్తుడునని, సనాతన ధర్మం కాపాడుతానంటూ జనంలోకి వచ్చిన పవన్ కల్యాణ్ ఇంత జరుగుతుంటే ఏమయ్యారని ప్రశ్నించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రశాంతంగా వున్న చంద్రగిరి నియోజకవర్గంను ఒక ఏడాదికే మాఫియాలకు అడ్డాగా మార్చేశారన్నారు. అమ్మవారి సన్నిధిలో ఆలయాలపై దాడులు జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఎక్కడ దాక్కున్నారు..? అని ప్రశ్నించారు. ఆలయాల విధ్వంసంలో ఆయన పాత్రలేదనుకుంటే ఆయన ప్రధాన అనుచరుడు కిషోర్రెడ్డిని పోలీసులకు అప్పగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతుంటే పోలీసులు స్పందించకపోవడం దారుణమని, విధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో బాధితులతో కలిసి కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం




**కోరుట్ల జూన్ 14 (మనం న్యూస్):** జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెటుపల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు. ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు.



**నల్లగొండ జూన్ 14( మనం న్యూస్ ):** ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల కృషికి ప్రతి కార్యకర్త పాటుపడాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు.శనివారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆమే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం డీఈఓ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యం తో వండిన అన్నాన్ని స్థానిక కాంగ్రెస్ కార్యకర్త వడ్డేపల్లి కాశిరాం నివాసంలో మహిళలతో కలిసి భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్నబియ్యం పంపిణీ చేయడం మంచి కార్యక్రమాన్ని అన్నారు.ధనవంతులు పేదలు ఒకే విధమైన అన్నాన్ని తినడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి పరిణామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప సుందర్, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మేడి శ్రావణ్ కుమార్, ఎడ్ల కాంచనమాల, వడ్డేపల్లి ఎల్లోరా, మేదరి తేజ, వడ్డేపల్లి కాశీరాం-శ్రీ మహాలక్ష్మి దంపతులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

**హుజూర్ నగర్,జూన్ 14, మనం న్యూస్:** గౌడ కులస్తులు ఐకమత్యంగా ఉంటూ అన్ని రంగాల్లో రాణించాలని గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘ సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి అన్నారు. శనివారం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్లో హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఉద్యోగులు,పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గౌడ విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాలను ఏర్పచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కాంపాటి రాధాకృష్ణ , తుమ్మల శ్రీనివాస్ గౌడ్ మొక్క రమేష్ గౌడ్, పెండెం రాంబాబు గౌడ్, వెలుగూరి కిరణ్ గౌడ్, మేకపోతుల శ్రీనివాస్ గౌడ్,మైసయ్య గౌడ్, సత్య నారాయణగౌడ్,యరగని శ్రీనివాస్ గౌడ్,యరగని సత్యనారాయణ గౌడ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## సిఎంపిఎఫ్ ఆర్గనైజేషన్ సామాజిక భద్రత కోసం 'ప్రయాస్'

**మంచిర్యాల,జూన్ 14 (మనం న్యూస్):** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(సిఎంపిఎఫ్) సామాజిక భద్రతను సులభంగా అందుబాటులో ఉంచేందుకు 'ప్రయాస్' (సామాజిక భద్రతకు హామీ ఇవ్వబడిన యాక్సెస్ కోసం ప్రాంప్ట్ రిజల్యూషన్) అనే చొరవను కోల్ ఇండియా ప్రారంభించింది. క్లెయిమ్ల పరిష్కారంలో జీరో పెండెన్సీని సాధించడం ఈ చొరవ లక్ష్యం. ఇందులో భాగంగా కొత్తగూడెం సీఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ప్రారంభించి ఈ చొరవను వివిధ వాటాదారులు ప్రశంసించారు. ధన్బాద్ సీఎంపిఎఫ్ఓ కమిషనర్ సూచనల మేరకు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతీయ కార్యాలయాలలో ఈ నమూనాను అమలు చేయాలని ప్రాంతీయ కమిషనర్ - 1 (గ్రీవెన్స్) శుక్రవారం (జూన్ 13న) అన్ని ప్రాంతీయ కమిషనర్లకు ఒక లేఖ జారీ చేశారు. లేఖ ప్రకారం, 'ప్రయాస్' కింద, ప్రతి ప్రాంతీయ కార్యాలయంలో 'ప్రయాస్' సమావేశం నిర్వహించబ డుతుంది, దీనిలో బొగ్గు కంపెనీల అధికారులు, సీఎంపిఎఫ్ఓ అధికారులు, ఇతర సంబంధిత ఉద్యోగులు పాల్గొంటారు. పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను సత్వర మరియు సకాలంలో పరిష్కరించడం ఈ సమావేశం యొక్క లక్ష్యం. పదవీ విరమణ చేసే సభ్యుల ప్రావిడెంట్ ఫండ్ తో పాటు పెన్షన్ క్లెయిమ్ల ప్రక్రియను వారి పదవీ విరమణ తేదీకి 6 నెలల ముందు ప్రారంభించాలని కూడా లేఖలో తెలిపారు . దీని కోసం, పదవీ విరమణ చేసే సభ్యుల జాబితాను తయారు చేసి, వారి సమాచారాన్ని సంబంధిత సమావేశాలలో ముందుగానే ప్రయత్నం చేస్తారు. తద్వారా పీఎఫ్ , పెన్షన్ క్లెయిమ్ ల మొత్తాన్ని సకాలంలో విడుదల చేస్తారు . ఈ లేఖ జారీ చేసిన తేదీ నుంచి వారం లోపు 'ప్రయాస్'




సమావేశం జరుగనున్నది . సమావేశం నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపి దీనితో పాటు, ప్రాంతీయ కార్యాలయాలు, బొగ్గు కంపెనీల మధ్య సమన్వయాన్ని ఏర్పాటు చేయడానికి ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తారు. 'జీరో పెండెన్సీ' (జీరో పెండింగ్ కేసులు) సాధించడం, బొగ్గు రంగ కార్మికులు, వారి కుటుంబాలకు సకాలంలో సామాజిక భద్రతా ప్రయోజనాలను అందించడం సీఎంపిఎఫ్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

# కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవలు అభినందనీయం

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్**




**కామారెడ్డి, జూన్ 14 ( మనంప్రతినిధి) :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ మరియు యూత్ విభాగం ఆధ్వర్యంలో ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన ఉత్తమ రక్తదాతల పురస్కారాల అభినందన,సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఆర్కే ఎన్ సిసి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్, జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి లు మాట్లాడుతూ., కామారెడ్డి రక్తదాతలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, 17 సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, తక్కువ సమయంలోనే తలసేమియా చిన్నారుల కోసం మూడు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం సామాన్యమైన విషయం కాదని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని,రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సామాజిక సేవకులు సర్వ్ నీడి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గౌతమ్ మాట్లాడుతూ రక్తదానం చేయాలంటే మంచి మనసు ఉండాలని,మానవత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే రక్తదానానికి ముందుకు వస్తారని అలాంటి రక్తదాతలకు కామారెడ్డి జిల్లాలో కొదవలేదని అన్నారు.రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నందుకు కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.సంవత్సర కాలంలో మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేసిన 24 మందికి పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్, ఉపాధ్యక్షులు వెంకటరమణ, డీన్ నవీన్, ప్రిన్సిపాల్ లు గోవర్ధన్ రెడ్డి, శంకర్, మోతే రాజిరెడ్డి, శివకృష్ణ, అంజల్ రెడ్డి అవార్డు గ్రహీతలు పాల్గొనడం జరిగింది.

# రాజీమార్గమే రాజమర్గం



- **జాతీయ లోక్ అదాలత్ లో టీఎస్పీ భార్గవి**

**బాన్సువాడ, జూన్ 14 ( మనం న్యూస్ ) :** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం బాన్సువాడ కోర్టు ప్రాంగణంలో బాన్సువాడ కోర్ట్ జడ్జ్ కుమారి టీఎస్పి భార్గవి అధ్యక్షతన లోక్అదాలత్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కార్టు జడ్జ్ కుమారి టీఎస్పి భార్గవి మాట్లాడుతూ., ఈ జాతయ లోక్ అదాలత్ ను కక్షిదారులు అందరు ఉపయోగించుకొని తమ తమ కేసులను పరిష్కరించు కోవలసిందిగా కోరడం జరిగింది. 'రాజీమార్గమే రాజమార్గం' కావున కక్షిదారులు తమ యొక్క కేసులను లోక్ అదాలత్ పరిష్కరించు కోవడం వల్ల కక్షిదారులు ఇద్దరు గెలవడం జర్గుతుందని అన్నారు. కావున అందరు కూడా ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ లో మోహన్ రెడ్డి, ఏజీపీ లక్ష్మి నారాయణ మూర్తి, సీనియర్ అడ్వకేట్ రమాకాంత రావు. రూరల్ సీఐ రాజేష్, అయ్యల ఆనంద్, కోర్ట్, బ్యాకు, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం



- **కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**కామారెడ్డి, జూన్ 14 ( మనంప్రతినిధి) :** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని పదవి చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలపై పోటో ప్రదర్శన(ఎగ్జిభిషణ్) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ ప్రదర్శనని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సాధించిన విజయాలపై ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేయటం జరిగింది. అనంతరం వికసిత భారత్ - 2047 లక్ష్యంపై బిజెపి కార్యకర్తలు ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., 11 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకొని నాయకుడు మోదీ అని నిరంతరం దేశ అభివృద్ధికి పాటు పడుతున్న వ్యక్తి అని అన్నారు. అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు నరేంద్ర మోదీ సొంతం అని అన్నారు. రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం సఫలం అయ్యిందనీ అన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం

- **ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**





**కామారెడ్డి టౌన్, జూన్ 14 ( మనం న్యూస్) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా జూన్ 14 నుండి జూలై 6 వరకు జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవిఎఫ్ సెంట్రల్ కమిటీ సభ్యులు గంజి రాజమౌళి గుప్తా, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా సూచనల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ., 29 రాష్ట్రాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించి లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించాలని దానిలో భాగంగానే తెలంగాణలో 3 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఈ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు,వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని రక్తదాతలు ప్రాణదాతలు అని, 29 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అందించడం జరిగింది,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను కీ చైన్లను అందజేయడం జరిగింది,34 మంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమిల్ హైమద్, వెంకటరమణ,సాయి కృష్ణ,మోతే రాజిరెడ్డి, ప్రమోద్, అరుణ్, పోశెట్టి లు పాల్గొనడం జరిగింది.

## జాతీయం- అంతర్జాతీయం

# సుప్రీంలో కేసు తేలేవరకూ 'గాలి'ని పార్టీ నుంచి సస్పెండ్ చేయండి

**బీజేపీ అధ్యక్షుడితోపాటు ప్రధాని, హోం మంత్రికి తపాల్ సోదరుల లేఖ**

**ఢిల్లీ, జూన్ 14 :** కర్ణాటకలోని గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ఎదుర్కొంటున్న అక్రమ మైనింగ్ కేసుపై సుప్రీంకోర్టు తుది నిర్ణయం తీసుకునేంత వరకూ ఆయన్ను బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని.. 'గాలి' మైనింగ్ దందాపై న్యాయపోరాటం చేస్తున్న సోదరులు తపాల్ గణేష్, ఏకాంబరంలు ఆ పార్టీ నాయకత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీఅధ్యక్షుడు జేపీ నడ్డాలకు లేఖ రాశారు. ''రాజ్యాంగంలోని ఆర్టికల్ 191, ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 8 ప్రకారం ఒక ఎమ్మెల్యే అక్రమ మైనింగ్‌కు



పాల్పడినా, సహజ వనరుల స్వరూపాన్ని దెబ్బతీసే అవినీతి కార్యకలాపాల్లో భాగస్వామి అయిన వారి చట్టసభ సభ్యత్వాన్ని రద్దు చేయొచ్చు. అక్రమ మైనింగ్‌లాంటి కార్యకలాపాలు ప్రజావిశ్వాసం, ప్రజాస్వామ్య బాధ్యతల ఉల్లంఘన కిందికి వస్తుంది. అది సదరు సభ్యుల చట్టసభ సభ్యత్వ రద్దుకు దారితీస్తుంది. గాలి జనార్దన్‌రెడ్డి, అతని అనుచర బృందానికి సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇస్తూ తెలంగాణ హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని మేం తప్పుబట్టడంలేదు. ఆ కేసు సుప్రీంకు వెళ్లి, దానిపై తుది తీర్పు వెలువరించేంత వరకూ గాలి జనార్దన్‌రరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. కుట్ర, మోసం, విశ్వాసఘాతుకానికి పాల్పడినందుకు కోర్టు ఆయనకు జైలు శిక్ష విధించింది. మంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన నేరాలు సీబీఐ కోర్టులో నిరూపితమయ్యాయి. బెయిల్‌తో బయటికొచ్చిన ఆయన ఇప్పటికీ అబద్ధాలు చెప్పడం మానడం లేదు. అందువల్ల ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి'' అని బీజేపీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.

# ట్రంప్ ఎన్నికల ప్రణాళికలకు ఫెడరల్ జడ్జి అడ్డుకట్ట!

**అట్లాంటా. జూన్ 14 :** అమెరికాలో సమగ్ర ఎన్నికలను సవరించడానికి ప్రయత్నిస్తున్న అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ఓ ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఈ ప్రయత్నం రాజ్యాంగ విరుద్ధమని వాదించిన డెమొక్రటిక్ స్టేట్ అటార్నీలతో ఏకీభవించారు. మార్చి 25న ట్రంప్ ఓ ఎన్నికల కార్యనిర్వహణ ఉత్తర్వును జారీచేశారు. దాని



ప్రకారం.. సమాఖ్య ఎన్నికల్లో ఓటు వేయడానికి నమోదు చేసుకునే ప్రతి ఒక్కరికి పౌరసత్వానికి సంబంధించిన పత్రాలు తప్పనిసరి, ఎన్నికల రోజున నాటికి మెయిల్ చేసిన బాక్సులను మాత్రమే అంగీకరించాలి. దీంతో కొత్త బ్యాలెట్ నియమాలకు కట్టుబడి ఉన్న రాష్ట్రాలకు మాత్రమే ఎన్నికల సమయంలో నిధులు మంజూరు చేయాలని అధికారులను బలవంతం చేశారు. ఈ ఉత్తర్వు రాష్ట్రాల రాజ్యాంగ అధికారాన్ని ఆక్రమించి, ఫియట్ ద్వారా ఎన్నికలను సవరించడానికి ప్రయత్నిస్తుందని అటార్నీల బృందం తన వాదనలను వినిపించింది. ఈ ఉత్తర్వు స్వేచ్ఛాయుత, న్యాయమైన, నిజాయతీ ఎన్నికలకు మద్దతునిస్తుంది అని శ్వేత సౌధం సమర్థించింది.

# విమాన ప్రమాదంలో 274కు చేరిన మృతులు



**అహ్మదాబాద్,జూన్ 14 :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైన ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 274కు చేరినట్లు తాజాగా అధికారులు వెల్లడించారు. వీరిలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది కాగా.. నివాస సముదాయంలోని ప్రజలు కొంతమంది మరణించినట్లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానాశ్రయానికి సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోయింది. దుర్ఘటన జరిగినప్పుడు విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు సహా 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్క ప్రయాణికుడు గాయాలతో బయటపడగా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక, విమానం కూలిన ప్రాంతంలోని బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం బాగా ధ్వంసమైంది. ఇందులో తొలుత 24 మంది మృతిచెందినట్లు సమాచారం రాగా.. ఇప్పుడా సంఖ్య 33కు పెరిగింది. దీంతో దుర్ఘటనలో మొత్తం మృతుల సంఖ్య 274కు చేరినట్లు అధికారులు వెల్లడించారు.

**దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ..**

ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు జరిపేందుకు ఉన్నత స్థాయి మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి గగనతల ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఓ కఠినమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఈ కమిటీ ప్రతిపాదించనుంది. అయితే, ఈ కమిటీ స్వతంత్రంగా పనిచేయనుందని.. ప్రస్తుతం ఘటనపై సంబంధిత అధికారుల సాంకేతిక దర్యాప్తు యథావిధిగా కొనసాగనుందని పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్‌ను అధికారులు గుర్తించారు. స్థానిక బీజే వైద్యకళాశాల భవనం పైకప్పుపై ఇది దొరికింది. దీన్ని విశ్లేషించి ఘటనకు గల కారణాలను తెలుసుకోనున్నారు.

# ఉపన్యాసాలు కాదు.. ముందు జాగ్రత్తలేవీ?

**అమిత్షాపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు**

**ఢిల్లీ, జూన్ 14 :** గుజరాత్లో ఘోర విమాన ప్రమాదం జరిగిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్షా చేసిన వ్యాఖ్యలు సున్నితత్వం లేనివంటూ కాంగ్రెస్ శుక్రవారం తీవ్రంగా విమర్శించింది. ప్రమాదాలను ఎవరూ ఆపలేరు అంటూ అమిత్ షా మాట్లాడిన ఓ వీడియోను కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ''విమానం కూలిన దుర్ఘటనలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఒక హోంమంత్రి ఇవ్వాల్సింది జవాబుదారీతనంతో వాగ్దానం అంతే కానీ విధి గురించి ఉపన్యాసం కాదు. ప్రమాదాలను ఎవరూ ఆపలేరు అనేది సరియైన సమాధానం కాదు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోనప్పుడు ఈ మంత్రిత్వ శాఖలు ఎందుకు? విమాన ప్రమాదాలు ప్రకృతి విపత్తు కాదు- ముందుగానే నివారించగలిగేవి. అలా నివారించాలంటే విమానయాన నియామకాల్లో, భద్రతా ప్రమాణాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ అమిత్షా మాటలు చూస్తుంటే.. భద్రతా ప్రమాణాలు, నియామకాల్లో, సంక్షోభ సంసిద్ధతల్లో పెట్టుబడులు పెట్టొద్దు అనా?'' అని పవన్ నిలదీశారు.

# కశ్మీర్ విషయంలో పొరపాటు.. భారతీయులకు ఇజ్రాయెల్ క్షమాపణలు

**జెరూసలెం, జూన్ 14 :** కశ్మీర్ విషయంలో తాను చేసిన పొరపాటుకు గానూ భారతీయులకు ఇజ్రాయెల్ క్షమాపణలు తెలిపింది. ఇంతకీ ఏం జరిగిందంటే..?

ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా మళ్లీ



భగ్గుమంది. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం భీకరస్థాయిలో విరుచుకుపడగా.. ఇరాన్ సైతం అంతేస్థాయిలో ప్రతిదాడులు చేసింది. ఈ ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) చేసిన ఓ పోస్ట్ భారతీయులను ఆగ్రహానికి గురిచేసింది. దీంతో ఐడీఎఫ్ క్షమాపణలు చెప్పింది.

టెహ్రాన్‌పై వైమానిక దాడులకు దిగిన ఐడీఎఫ్.. శుక్రవారం రాత్రి తమ 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. ''ఇరాన్‌కు ఇజ్రాయెల్ అంతిమ లక్ష్యం కాదు. ఇది ప్రారంభం మాత్రమే. ఆ దేశం ప్రపంచం మొత్తానికి పెనుముప్పే. ఇప్పుడు మాకు మరో అవకాశం లేదు'' అని ఐడీఎఫ్ అందులో రాసుకొచ్చింది. దీన్ని ప్రతిబింబించేలా ప్రపంచ పటానికి సంబంధించిన ఓ ఫొటోను కూడా జత చేసింది. అయితే, అందులో భారత మ్యాప్‌ను తప్పుగా చూపించడం వివాదాస్పదమైంది.

ఆ ఫొటోలో జమ్మూకశ్మీర్‌ను పాకిస్థాన్‌లోని భూభాగంగా చూపిస్తున్నట్లు ఉండటంతో భారత నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. దాన్ని వెంటనే డిలీట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ట్యాగ్ చేస్తూ పోస్టులు పెట్టారు. దీంతో ఐడీఎఫ్ స్పందించింది. ''అది కేవలం ఇరాన్ ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను ఉదహరించడం కోసం చేసిన పోస్ట్ మాత్రమే. అందులో ఉపయోగించిన మ్యాప్ ఫొటో.. దేశాల సరిహద్దులను కచ్చితంగా చూపించడంలో విఫలమైంది. ఈ తప్పిదానికి మేం క్షమాపణలు తెలియజేస్తున్నాం''అని మరో పోస్ట్ చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ తీవ్ర స్థాయికి చేరిన సంగతి తెలిసిందే. తొలుత ఇరాన్ అణు, సైనిక స్థావరాలు, సైనిక ఉన్నతాధికారులు లక్ష్యంగా వందల క్షిపణులు, డ్రోన్లతో ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ భీకర పోరులో కీలకమైన మిలిటరీ నాయకత్వాన్ని, అణుశాస్త్రవేత్తలను టెహ్రాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాల్లోని మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ తొలుత భారీ సంఖ్యలో డ్రోన్లను ఇజ్రాయెల్ పైకి పంపింది. ఆ తర్వాత శుక్రవారం రాత్రి వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో టెలి అవీవ్, జెరూసలేంలలో పలుచోట్ల పేలుళ్లు జరిగాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య దాడులు కొనసాగుతున్నాయి.

# అమెరికాతో న్యూక్లియర్ ఒప్పందంపై చర్చలు అర్థరహితం : ఇరాన్

**టెహ్రాన్ , జూన్ 14 :** ఇజ్రాయెల్‌తో దాడులు కొనసాగుతున్న వేళ.. అమెరికాతో న్యూక్లియర్ ఒప్పందంపై చర్చలు అర్థరహితమని ఇరాన్ అభిప్రాయం వ్యక్తంచేసింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌లోని అణు స్థావరాలపై ఇజ్రాయెల్ వందకు పైగా బాంబులతో విరుచుకుపడడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. దీంతో టెహ్రాన్ సైతం టెల్‌అవీవ్‌పై అంతేస్థాయిలో ప్రతిదాడులు చేసింది. ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్న సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ స్పందిస్తూ.. ఇరాన్ ఇప్పటికైనా తమతో అణు ఒప్పందాలపై చర్చలకు రావాలన్నారు. లేదంటే ఇంకా దారుణ పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలపై ఇరాన్ స్పందిస్తూ.. టెహ్రాన్ అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చలు అర్థరహితమని పేర్కొంది. తమపై దాడికి అగ్రరాజ్యం ఇజ్రాయెల్‌కు మద్దతు పలికిందని విమర్శించింది. అమెరికా ఒకవైపు ఇరాన్‌పై దాడులకు మద్దతునిస్తూ..మరోవైపు అణు



ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరైన చర్య కాదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘై పేర్కొన్నారు.

అగ్రరాజ్యం అనుమతి లేకుండా అసలు ఇజ్రాయెల్ తమపై దాడి చేసే అవకాశమే లేదని అన్నారు. అయితే ఇరాన్, అమెరికా మధ్య అణుఒప్పందం కోసం ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 సార్లు చర్చలు జరిగినప్పటికీ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ఆదివారం ఆరోసారి చర్చలు జరగాల్సి ఉంది. అయితే యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఈ చర్చలు జరుగుతాయా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది.

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో శుక్రవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌ను మరోసారి హెచ్చరించారు. తమతో అణుఒప్పందం చేసుకోకపోతే.. ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రమవుతాయని స్పష్టంచేశారు. పరిస్థితి చేయి దాటకముందే దీనిపై నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇజ్రాయెల్ దాడుల గురించి తమకు ముందే తెలుసని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ దాడుల్లో తమ ప్రమేయం లేదని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంచేశారు. ఇరాన్ ఏదైనా ప్రతీకార దాడులకు పాల్పడితే దాన్ని ఎదుర్కొనేందుకు తమ సైన్యంలోని సెంట్రల్ కమాండ్ సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. అమెరికా తనను తాను రక్షించుకోవడంతో పాటు ఇజ్రాయెల్‌ను కూడా కాపాడేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# అమ్మకు బోనం




## పోతరాజుల విన్యాసాలు, నృత్యాలు
## మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**హుస్నాబాద్, జూన్ 14,(మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచేది బోనాల పండుగ. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. శివసత్తుల పూనకాలు.. భక్తుల కోలహలం.. డప్పు చప్పుళ్ళతో భక్తులు పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని అమ్మవారికి బోనం సమర్పించారు. బోనం అంటే భోజనం అని అర్థం. కొత్త మట్టికుండలో పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, వేపాకులను జడలు అల్లి కుండకు పూలమాలతో అలంకరిస్తారు. ఆ కుండలో పసుపు కలిపి వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం, పచ్చి పులుసు, ఆకుకూర మొదలు వంటలు నైవేద్యంగా పెట్టుకొని దానిపై అలంకరించిన మరో చిన్న కుండలో నీళ్లు పోసి అందులో కొంచెం బెల్లం పెరుగు చేస్తారు. దీనినే సాక అంటారు. ఈ చిన్న కుండపై మట్టి కంచుడు పెట్టి అందులో నూనె పోసి గండ దీపం వెలిగిస్తారు. డప్పులతో.. పోతరాజు ఆటలతో.. మంగళ హారతులతో ఊరేగింపుగా గుడికి వెళ్లి అమ్మవారికి సమర్పిస్తారు. బోనాల పండుగ జరుపుతున్నప్పుడు ప్రాంతంలో వాళ్లంతా కలిసి అమ్మవారి దగ్గరికి ఊరేగింపుగా వెళ్లి కలిసి జరుపుకోవడం పండుగ లోని గొప్పతనం. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు, గౌడ సంఘం నాయకులు, సీనియర్ నాయకులు పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, కక్కెర్ల రవీందర్ గౌడ్ , పూదరి చంద్రమౌళి గౌడ్, పూదరి రవీందర్ గౌడ్, పెరుమాండ్ల నర్సాగౌడ్, పచ్చి మట్ల అంజయ్య గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, పూదరి మహేష్ గౌడ్, బత్తిని మహేందర్ గౌడ్, పూదరి సత్యం గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ తో పాటు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలలో
# అల్ఫోర్స్ అఖండ విజయం





**కరీంనగర్, జూన్ 14(మనం ప్రతినిధి):** నీట్-2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారు. వి.శశాంత్రెడ్డి 599 మార్కులు , బి. వర్షిత్ 556 మార్కులు, అదిబాపిరోజ్ 553 మార్కులు, జె. మైథిలి 535 మార్కులు, యమ్.డి. అఫ్నాన్ 513 మార్కులు, బి. భువనకృతి 508 మార్కులు, ఏ. సాత్విక 507 మార్కులు, జె. అనూష 500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నీట్ కోచింగ్ లో డాక్టర్స్ -30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ అందించిన మూడవ సంవత్సరములో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుందన్నారు. 8 మంది విద్యార్థులు 500 లు అపై మార్కులు సాధించడము విశేషమని సుమారుగా 100 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని తెలిపారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదల కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగిందన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అధికముగా సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనం అన్నారు. నీట్, ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్, ఇంతవరకు ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న అల్ఫోర్స్, తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్ లో చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి , ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామని అన్నారు. ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను అభినందించారు. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జికృష్ణ




**పెద్దపల్లి జూన్ 14 (మనం ప్రతినిధి):** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**హుస్నాబాద్,జూన్ 14,(మనం న్యూస్):** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం పందిళ్ళ గ్రామ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మగాని ప్రశాంత్ గౌడ్ ఎన్నికైనట్లు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఎన్నికల అధికారి శ్రావణ్ ప్రకటించారు. తెలంగాణ సహకార సంఘం ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో జరిగిన ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా శ్రావణ్ హాజరై ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికలో సంఘంలో సభ్యత్వం ఉన్న సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల శ్రీనివాస్, డైరెక్టర్లుగా బొమ్మగాని రవిందర్ గౌడ్, గోపగోని సమ్మయ్యగౌడ్, బొమ్మగాని తిరుపతిగౌడ్, బండి సంపత్ గౌడ్, పూదరి రవిందర్ గౌడ్, బంధారం రాధవ్వలు ఎన్నికైనట్లు ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు. నియామకమైన ఈ పాలకవర్గం నేటి నుంచి ఐదేళ్ల వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో తనకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రానున్న రోజుల్లో సంఘం బలోపేతంతో పాటు ప్రభుత్వం నుంచి సంఘానికి రావాల్సిన పథకాలను సాధించుకునేందుకు ముందుంటా అన్నారు.

# రక్త దానం ప్రాణ దానంతో సమానం



**సిద్ధిపేట రూరల్, జూన్ 14, మనం న్యూస్:** రక్తదానం ప్రాణ దానంతో సమానమని, అత్యవసర సమయంలో రక్త దానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం నాడు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గడిచిన 6 నెలల నుండి అత్యవసర సమయాలలో రక్తదానం చేసిన వ్యక్తులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రక్తదానంలో ముందుండాలని రక్తదానం ఒక ప్రాణదానంతో సమానమన్నారు. రక్తదానం కేవలం ఇతరులకు సహాయం చేయడమే కాకుండా దాతలకు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని తెలిపారు. ఆరు నెలల నుండి అత్యవసర సమయాలలో రక్తదానం చేస్తున్నటువంటి వ్యక్తులందరిని ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాలతో సత్కరించి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన మెడికల్ కళాశాల విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ వడ్లకొండ సాయికుమార్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డా. శ్రావణి, ఆర్ ఎం ఓ సదానందం, టెక్నికల్ సూపర్వైజర్ చంద్రం, బి.ఆర్.ఎస్. నాయకులు పిండి అరవింద్, పవన్, దాతలు కానిస్టేబుల్స్ శ్రీనివాస్, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా సేవలందిస్తా
## సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా కె. హైమావతి బాధ్యతల స్వీకరణ



**సిద్దిపేట రూరల్, జూన్ 14, మనం న్యూస్:** జిల్లా ప్రజలకు ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను చేరువ చేస్తూ అధికారుల సమన్వయంతో జిల్లా ప్రజలకు అన్ని రంగాలలో సమర్థవంతంగా సేవలందిస్తానని సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. సిద్దిపేటలోని ఐడిఓసి కలెక్టర్ ఛాంబర్లో శనివారం జిల్లా నూతన కలెక్టర్ గా కె. హైమావతి కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలని, వాటిని జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల అధికారులను పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు. అంతకుముందు జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెల్లిన జిల్లా కలెక్టర్ మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలువగా జిల్లా కలెక్టర్ మను చౌదరి నూతన జిల్లా కలెక్టర్ హైమావతికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాకు ఉత్తమ అవార్డు

- అత్యధిక రక్త యూనిట్లు సేకరించిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ
- జిల్లా నుంచి అవార్డు స్వీకరించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి
- రక్తదాన దినోత్సవం సందర్భంగా బహుకరించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ. జిష్ణు దేవ్ వర్మ



**నాగర్ కర్నూల్, జూన్ 13(మనం ప్రతినిధి):** జిల్లాకు ఉత్తమ అవార్డు లభించింది. జిల్లాలో అత్యధిక రక్త యూనిట్లు సేకరించినందుకు గానూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యింది. ఈ మేరకు రక్తదాన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్ భవన్లో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అవార్డులను ప్రదానం చేయగా నాగర్ కర్నూల్ జిల్లా నుంచి అవార్డును ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొని అవార్డును అందుకోవడం తనకు చాలా గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి ఇంకొకరి జీవితంలో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. ఒక్కరు రక్తదానం చేస్తే ముగ్గురి జీవితాలు కాపాడిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంవత్సరంలో కనీసం ఒకటి లేదా రెండు సార్లు రక్తదానం చేయాలని అది మన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# వారానికోసారి వస్తా
## పూర్వ వైభవమే అందరి లక్ష్యం
## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్




**సిద్దిపేట, జూన్ 14(మనంప్రతినిధి):** వారానికోసారొస్తా... సమస్యలను పరిష్కరించుకుందాం.. సమిష్టిగా ముందుకు సాగుదాం.. తిరిగి కాంగ్రెస్ కు పూర్వ వైభవం తెద్దామని రాష్ట్ర భూ గర్భ గనుల, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు. సిద్దిపేటతో తమ కుటుంబానికి ఎనలేని అనుబంధం ఉంది. అదే అనుబంధాన్ని కొనసాగిస్తా... అందరితో కలిసి సమిష్టిగా ముందుకు సాగుతూ ఒకనాటి పూర్వ వైభవాన్ని మీ అందరి సహకారంతో తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తన సొంత జిల్లా అయిన కరీంనగర్ కు వెళ్తున్న క్రమంలో శనివారం ఉదయం సిద్దిపేటలో పొన్నాల చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రంగధాంపల్లి చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ సిద్దిపేటలో ఇంతటి ఘన స్వాగతం తనకు ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్ల అమలు దిశగా ముందుకు సాగుతుందన్నారు. విభేదాలు వీడుదాం... సమిష్టిగా ముందుకు సాగుదాం... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటే విధంగా అందరూ కలివిడిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వైపు ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటా తిరుగుతూ వివరిస్తూనే మరో వైపు కాంగ్రెస్ కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతామన్నారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసుకురావడమే అంతిమ లక్ష్యంగా అందరం పని చేద్దామన్నారు. రైతు రుణమాఫీ, మహిళలకు బస్సుల్లో ఉచిత రవాణా, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలను ఒక వైపు అందజేస్తూనే మరో వైపు పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హరికృష్ణ, నాయకులు దరిపల్లి చంద్రం, నాయిని నర్సింహారెడ్డి, దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, ముద్దం లక్ష్మి, గంప మహేందర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిది

- ఘనంగా వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హరికృష్ణ

**సిద్దిపేట, జూన్ 14, మనం న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తూ సిద్దిపేట జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శ నివారం సిద్దిపేట జిల్లా నుండి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాకు బదిలీపై వెళ్తున్న కలెక్టర్ మను చౌదరిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను కలెక్టర్ అందరికీ చేరువయ్యేలా గ్రామ స్థాయి నుండి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు కలీమొద్దీన్, డిసిసి, మహిళా అధ్యక్షురాలు ముద్దం



లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డిసిసి కార్యదర్శి షాబుద్దీన్, మేరుగు రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్, ఎన్.ఎస్.యు.ఐ. వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, అతిఫ్, కవిత, సన, రజిని తది తరులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

## ఈనెల 23వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలి
## దరఖాస్తులు నేరుగా కళాశాలలో ఇవ్వాలి
## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ, జూన్ 14( మనం ప్రతినిధి ):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, చర్లపల్లి, నల్లగొండ కళాశాల యందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం కావడం జరిగింది. ఇందుకు సంబంధించిన గోడ ప్రతిని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఆవిష్కరించారు. అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న కోర్సులు - బీఎస్సీ ( బిజెడ్సి, ఎంజెడ్సి,ఎంపీసీ,ఎంపీసీఎస్, ఎంఎస్సీఎస్, ఏంఎస్డిఎస్), బీకాం (బిఏ, సీఏ), బిఏ( హెచ్ఈపి).దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటుగా జనవరి 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధృవీకరణ పత్రం ( గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1,50,000/రూ.లోపు పట్టణ ప్రాంతాలకు చెందిన వారు 2 లక్షల రూపాయల లోపు ఉండాలి.) ఈ దరఖాస్తులను జత చేసి నేరుగా జూన్ 23 లోపు కళాశాలలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో ఎస్సీ రాజ్ కుమార్ (ప్రాజెక్ట్ డైరెక్టర్, హౌసింగ్ నల్లగొండ ), కళాశాల ప్రిన్సిపాల్ డా. పవిత్ర వాణికర్ణ కళాశాల అడ్మిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







**హైటెక్స్‌లో గద్దర్ పురస్కారాల ప్రదానోత్సవం :** హైదరాబాద్, మనం సెంట్రల్‌డెస్క్: తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు హాజరయ్యారు. ఎఫ్డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎఫ్డీసీ ఎండీ హరీశ్‌తో కలిసి వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. పలువురు సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు.

## తెలుగు సినిమా రంగంలో పొడుస్తున్న పొద్దు

### అంగరంగ వైభోగంగా

# గద్దర్ అవార్డుల వేడుక



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటులు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## ప్రపంచంలో నెంబర్ వన్ సినిరంగంగా నిలపాలి: సీఎం రేవంత్‌రెడ్డి

గద్దర్ అవార్డు విజేతలకు అభినందనలు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. సినీ పరిశ్రమను గౌరవించుకోవాలన్నదే మా ప్రభుత్వ విధానని.. ఇందులో భాగంగానే 14 ఏళ్ల క్రితం ఆగిన సినీ పురస్కారాలని గద్దర్ అవార్డుల పేరిట మళ్లీ తిరిగి ప్రారంభించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సినీ పరిశ్రమను గౌరవించుకోవడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమకు అండగా ఉంటుందని.. కళాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. సినీ పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తోందని.. గతంలో ఇచ్చిన నంది అవార్డులను ప్రవేశపెట్టింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. తెలంగాణ సిని పరిశ్రమను ప్రపంచంలో అద్భుత సిని రంగంగా తీర్చిదిద్దాలని కోరారు. దానికి కావాల్సిన సహకారాన్ని అందజేస్తామని, తమకు ఏది అవసరమున్న తనను సంప్రదించవచ్చన్నారు. భారత సిని పరిశ్రమ అంటే ఈ నాడు తెలంగాణ సిని పరిశ్రమ అని చెప్పారు. ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలిపారు.



గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది.



## స్పెషల్ అవార్డ్స్

- **ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు:** నందమూరి బాలకృష్ణ
- **పైడి జైరాజ్ అవార్డు:** మణిరత్నం
- **బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు:** సుకుమార్
- **నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డు:** అట్లూరి పూర్ణ చంద్రరావు
- **కాంతారావు ఫిల్మ్ అవార్డు:** విజయ్ దేవరకొండ
- **రఘుపతి వెంకయ్య అవార్డు:** యండమూరి వీరేంద్రనాథ్

ఈ సందర్భంగా జ్యూరీ కమిటీనీ సత్కరించారు. మురళీ మోహన్, జయసుధ తదితరులు పురస్కారాలు అందుకున్నారు. వేదికపై పలువురు ఇచ్చిన ప్రదర్శనలు ఆహూతులను మెప్పించాయి.



## ఎవరెవరు ఏ విభాగంలో అవార్డు అందుకున్నారంటే..?

- **ఉత్తమ నటుడు:** అల్లు అర్జున్
- **ఉత్తమ నటి:** నివేదా థామస్ (35 చిన్న కథ కాదు)
- **ఉత్తమ దర్శకుడు:** నాగ్ అశ్విన్
- **ప్రథమ ఉత్తమ చిత్రం:** కల్కి 2898 ఏడీ
- **ద్వితీయ ఉత్తమ చిత్రం:** పొట్టేల్
- **తృతీయ ఉత్తమ చిత్రం:** లక్కీ భాస్కర్
- **ఉత్తమ బాలల చిత్రం:** 35 చిన్న కథ కాదు
- **ఉత్తమ ప్రజాదరణ చిత్రం:** ఆయ్ : మేం ఫ్రెండ్సండీ
- **ఉత్తమ సహాయ నటుడు:** ఎస్ జే సూర్య (సరిపోదా శనివారం)
- **ఉత్తమ సహాయ నటి:** శరణ్య (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
- **ఉత్తమ సంగీత దర్శకుడు:** భీమ్స్ సిసిరోలియో (రజాకార్)
- **ఉత్తమ నేపథ్య గాయకుడు:** సిధ్ శ్రీరామ్: ఊరు భైరవ కోన (నిజమే నే చెబుతున్నా)
- **ఉత్తమ నేపథ్య గాయని:** శ్రేయా ఘోషల్: పుష్ప2 (సూసేకి అగ్గిరవ్వ మాదిరి..) (హాజరు కాలేదు)
- **ఉత్తమ కొరియోగ్రాఫర్:** గణేష్ ఆచార్య (దేవర-ఆయుధపూజ)
- **ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ:** చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్ స్టర్)
- **ఉత్తమ హాస్యనటుడు:** సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా2)
- **ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా:** వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
- **ఉత్తమ సినిమాటోగ్రాఫర్:** విశ్వనాథ్ రెడ్డి (గామి)
- **ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్:** అధ్నితిన్ జిహానీ చౌదరి (కల్కి 2898 ఏడీ)
- **ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్:** నల్ల శ్రీను (రజాకార్)
- **ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్:** అర్చనా రావు, అజయ్ కుమార్ (కల్కి 2898 ఏడీ)
- **ఉత్తమ ఎడిటర్:** నవీన్ నూలి (లక్కీ భాస్కర్)
- **ఉత్తమ గేయ రచయిత:** చంద్రబోస్ (రాజు యాదవ్)
- **ఉత్తమ కథా రచయిత:** శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి)
- **ఉత్తమ ఆడియోగ్రాఫర్:** అరవింద్ మేనన్ (గామి)
- **ఉత్తమ చైల్ ఆర్టిస్ట్:** అరుణ్ దేవ్ (35: చిన్న కథ కాదు), హారిక (మెర్సీ కిల్లింగ్)
- **ఫీచర్ ఫిల్మ్ ఆన్ నేషనల్ ఇంటిగ్రేషన్ కమ్యూనల్ హార్మోనీ సోషల్ అప్లిస్ట్:** కమిటీ కుర్రాళ్లు
- **ఉత్తమ చారిత్రక చిత్రం:** రజాకార్
- **స్పెషల్ జ్యూరీ:** దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్)
- **స్పెషల్ జ్యూరీ:** అనన్య నాగళ్ల (పొట్టేల్)
- **స్పెషల్ జ్యూరీ:** సుజిత్, సందీప్ (క)
- **స్పెషల్ జ్యూరీ:** ప్రశాంత్రెడ్డి, రాజేశ్ (రాజు యాదవ్)
- **జ్యూరీ స్పెషల్ మెన్షన్ :** ఫరియా అబ్దుల్లా (మత్తువదలరా)
- **ఉత్తమ తొలి చిత్రం:** యదు వంశీ (కమిటీ కుర్రాళ్లు)




# 27 ఏళ్ల నిరీక్షణ... డబ్ల్యూటీసీ విజేత సౌతాఫ్రికా

● **ఫైనల్లో కంగరూ చిత్తు**

**మనం, స్పోర్ట్స్ డెస్క్ :** టెంబా బావుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా జట్టు ఆస్ట్రేలియాపై ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్ను గెలుచుకోవడం ద్వారా చరిత్రలో తమ పేర్లను లిఖించుకుంది. 27 సంవత్సరాల తర్వాత దక్షిణాఫ్రికాకు ఇది తొలి ఐసిసి టైటిల్.

2 క్వార్టర్ ఫైనల్స్, 12 సెమీ ఫైనల్స్, ఆ తర్వాత ఒక ఫైనల్, చివరికి దక్షిణాఫ్రికా ఆ ఘనతను సాధించింది. 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వారు ఐసీసీ టోర్నమెంట్ ఛాంపియన్లుగా నిలిచారు. జూన్ 14, శనివారం ఐడెన్ మార్క్రమ్ మరియు టెంబా బావుమా బలమైన ఆస్ట్రేలియన్లతో జరిగిన మ్యాచ్లో దేశ ఐసీసీ ట్రోఫీ కరువును ముగించినప్పుడు దక్షిణాఫ్రికా ఆటగాళ్ల కళ్ళలో నీళ్లు తిరిగాయి.

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్లతో జరిగిన ఫైనల్ పోరులో రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది. ఆట యొక్క మొదటి రెండు రోజుల్లో 28 వికెట్లు తీసిన లార్డ్స్ పిచ్లో మార్క్రామ్,బావుమా ధిక్కార భాగస్వామ్యం నెలకొల్పిన 3వ రోజు రెండవ సెషన్ నుండి ఈ రచన గోడపై ఉంది. 282 పరుగుల భారీ లక్ష్యానికి వ్యతిరేకంగా ఒకేసారి ఒక పరుగును కొట్టడం ద్వారా ఈ జంట అసాధారణమైన పట్టుదల మరియు ఆకలిని ప్రదర్శించారు.







Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.